Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 253 విశాఖపట్నం, 24 జూలై 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



## నిర్మలమ్మ బడ్జెట్‌పై హర్షాతిరేకాలు

మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు, వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్. 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా ఈ బడ్జెట్‌ను రూపొందించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన-ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు.

స్టాండర్డ్ డిడక్షన్ రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంపు. కొత్త పన్ను విధానం శ్లాబుల్లో మార్పులు. సున్నా నుంచి రూ.3 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు.

మొబైల్ ఫోన్లు, మొబైల్ పీసీబీఏ, మొబైల్ ఛార్జర్లపై విధించే బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 15 శాతానికి తగ్గింపు. బంగారం, వెండిపై దిగుమతి సుంకం 6 శాతానికి తగ్గింపు. ప్లాటినమ్‌పై 6.4శాతానికి కుదింపు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 3 కోట్ల అదనపు ఇళ్ల నిర్మాణం. అర్బన్ హౌసింగ్ కోసం ఐదేళ్లలో రూ.2.2 లక్షల కోట్లు కేటాయింపు.

పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం అద్దె గృహాల నిర్మాణం. పీపీపీ విధానంలో డార్మిటరీ తరహా ఇళ్ల నిర్మాణం.

ముద్రా రుణాలు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంపు. బడ్జెట్‌లో గ్రామీణ అభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు కేటాయింపు

ప్రకృతి వ్యవసాయంలోకి దేశవ్యాప్తంగా కోటి మంది రైతులను తీసుకొచ్చే ప్రణాళిక. 5 రాష్ట్రాల్లో కిసాన్ క్రెడిట్ కార్డులు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల అభివృద్ధికి రూ.1.5 లక్షల కోట్లు.

వచ్చే ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు నైపుణ్యాల శిక్షణ. 500 పెద్ద కంపెనీల్లో ఇంటర్న్‌షిప్‌లు.

దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు రూ.10 లక్షల వరకు విద్యా రుణాలు.

మౌలిక సదుపాయాల కల్పనకు రూ.11.11 లక్షల కోట్ల కేటాయింపు. జీడీపీలో ఇది 3.4 శాతానికి సమానం.

మహిళలు, బాలికల కోసం రూ.3 లక్షల కోట్లతో పథకాలు. విద్య, ఉపాధి, నైపుణ్యాలభివృద్ధికి రూ.1.48 లక్షల కోట్లు

ఎంపిక చేసిన నగరాల్లో స్ట్రీట్ ఫుడ్ హబ్‌ల ఏర్పాటు. రాష్ట్రాల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రూ.1.5 లక్షల కోట్లతో దీర్ఘకాల వడ్డీ రహిత రుణాలు.

కొత్త ఉద్యోగులకు మూడు ప్రోత్సాహకాలు. సంఘటిత రంగంలోకి ప్రవేశించిన తొలిసారి ఉద్యోగులకు ఒక నెల వేతనం మూడు వాయిదాల్లో గరిష్ఠంగా రూ.15 వేలు చెల్లింపు. నెలకు గరిష్ఠంగా రూ. లక్ష లోపు వేతనం ఉన్నవారు అర్హులు. దీనివల్ల 210 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరుతుంది.

పీఎం స్వనిధి కింద వంద నగరాల్లో ప్రత్యేక వారాంతపు సంతలు ఏర్పాటు.

క్యాపిటల్ గెయిన్స్ విధానం సరళీకరణ. దీర్ఘకాల లాభాలపై 12.5శాతం పన్ను. స్టార్టప్‌లకు ప్రోత్సాహకం.. ఏంజెల్ ట్యాక్స్ రద్దు.

**ఈ వస్తువుల ధరలు తగ్గుతాయ్**

కేంద్ర బడ్జెట్‌లో పలు క్యాన్సర్ ఔషధాలు, మొబైల్ ఫోన్లపై కస్టమ్స్ సుంకాన్ని భారీగా తగ్గిస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీంతో రిటైల్ మార్కెట్‌లో వీటి ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. అలాగే, కేంద్రం నిర్ణయంతో బంగారం, వెండి, లెదర్ వస్తువులు, సీఫుడ్ చౌకగా లభించనున్నాయి. పలు వస్తువులపై ఎక్సైజ్ సుంకాన్ని పెంచడంతో వాటి ధరలు పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రిటైల్ మార్కెట్లో ధరలు తగ్గే, పెరిగే అవకాశం ఉన్న కొన్ని వస్తువుల్ని పరిశీలిస్తే..

**ధరలు తగ్గే వస్తువులివే..!**

మొబైల్ ఫోన్లు, మొబైల్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, ఛార్జర్లపై బేసిక్ కస్టమ్స్ తగ్గించడంతో వినియోగదారులకు స్మార్ట్‌ఫోన్ల ధరలు తగ్గే అవకాశం ఉంది. ఈ చర్యను మేడిన్ ఇండియా మాన్యుఫాక్చరింగ్ రంగానికి శుభసూచికంగా పేర్కొంటున్నారు. గత ఆరేళ్లలో మొబైల్ ఫోన్ల దేశీయ ఉత్పత్తి, ఎగుమతుల్లో గణనీయమైన వృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

**క్యాన్సర్ డ్రగ్స్:** మూడు క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. దీంతో ఆ ధరలు తగ్గే అవకాశం ఉంది.

**బంగారం, వెండి:** వీటిపై కస్టమ్స్ సుంకాన్ని 6శాతానికి తగ్గించారు. ఈ చర్యతో రిటైల్ డిమాండ్ పెరుగుతుందని, తద్వారా స్మగ్లింగ్‌ను అరికట్టడంలో దోహదపడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

ప్లాటినమ్‌పైనా 6.5% కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తూ నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. బంగారం, వెండి, ప్లాటినమ్‌పై బేసిక్ కస్టమ్స్ సుంకం తగ్గించాలంటూ ఎప్పటినుంచో జెమ్స్ అండ్ జ్యువెలరీ పరిశ్రమ డిమాండ్ చేస్తోంది.

**సీ ఫుడ్:** రొయ్యలు, చేపల మేతపై బేసిక్ కస్టమ్స్ సుంకం 5%కి తగ్గించారు. తద్వారా వీటి ధరలు తగ్గే అవకాశం ఉంది.

**సోలార్ ఎనర్జీ భాగాలు:** సౌర విద్యుత్ సంబంధిత భాగాలపై సుంకాన్ని పొడిగించకూడదని కేంద్రం ప్రతిపాదించింది.

**ఫుట్‌వేర్:** లెదర్, ఫుట్‌వేర్‌పై కస్టమ్స్ సుంకం తగ్గించడంతో పాటు ఫెర్రోనికెల్, బ్లిస్టర్ కాపర్ వంటి మినరల్స్‌పై బేసిక్స్ కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తూ ప్రతిపాదించారు.

**మరింత ప్రియం అయ్యే వస్తువులివే.. !**

టెలికం పరికరాలు: మదర్‌బోర్డులపై 5శాతం దిగుమతి సుంకాన్ని పెంచాలని కేంద్రం బడ్జెట్‌లో ప్రతిపాదించింది. దీంతో ఆయా వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది.

అమ్మోనియం నైట్రేట్, నాన్ బయో డీగ్రేడబుల్ ప్లాస్టిక్‌పై కస్టమ్స్ సుంకాన్ని 10శాతానికి పెంచారు. దీంతో ఆయా వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది.

**కొత్త పన్ను విధానంలో మార్పులు.. స్టాండర్డ్ డిడక్షన్ పెంపు**

బడ్జెట్‌లో వేతన జీవికి స్వల్ప ఊరటనిస్తూ కొత్త పన్ను విధానంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొన్ని మార్పులు చేశారు. పన్ను శ్లాబుల్లో మార్పుతో పాటు, స్టాండర్డ్ డిక్షన్ విషయంలో ఊరటనిచ్చారు. ప్రస్తుతం స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేలుగా ఉండగా.. ఆ మొత్తాన్ని రూ.75 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. స్టాండర్డ్ డిడక్షన్ మొత్తాన్ని 50 శాతం పెంచినట్లయ్యింది. దీనివల్ల రూ.17,500 వరకు పన్ను ఆదా చేసుకోవచ్చని నిర్మలమ్మ ప్రకటించారు. పాత పన్ను విధానంలో మాత్రం ఎలాంటి మార్పులూ చేయలేదు. మంగళవారం తన బడ్జెట్ ప్రసంగంలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొత్త పన్ను శ్లాబులు 2024 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. 2025-26 మదింపు సంవత్సరంలో ఈ విధానంలో ఊరట పొందొచ్చు.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన మార్పుల ప్రకారం ఎప్పటిలానే కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల వరకు ఎలాంటి పన్నూ ఉండదు. గతంలో (మిగతా 2లో)

## అప్పటి వరకూ కూటమి కలిసే ఉంటుంది.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు..



అసెంబ్లీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించేవరకు కూటమి కలిసే ముందుకు సాగుతుందన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే స్పష్టత ఇచ్చారన్నారు సీఎం చంద్రబాబు. ఏపీలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మొత్తం ఐదు రోజులు సమావేశాలు నిర్వహించాలని తీర్మానించారు. సభకు వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని ప్రారంభించారు. అమరావతికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందని తెలిపారు. అందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేంద్రం పోలవరం పూర్తిచేస్తామనడం అభినందనీయం అన్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ఫలితాలపై కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.

జూన్ 4న వచ్చిన ఫలితాలు కొత్త చరిత్ర సృష్టించాయన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమికి 93శాతం స్ట్రైక్ రేట్.. 57శాతం ఓట్లు వచ్చాయన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో కూడా ఇలాంటి ఫలితాలు రాలేదన్నారు. భవిష్యత్ తరాల కోసం బాధ్యతతో ఓటేశారని ఓటర్లను కొనియాడారు. టీడీపీ, జనసేనకు బీజేపీ తోడవడంతో ఎన్నికల ఫలితాల్లో సునామీ వచ్చిందని చెప్పారు. అలాగే సామాజిక బాధ్యతతో పవన్ ముందుకు వచ్చారని తెలిపారు. టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని, రాష్ట్రంలో అప్పుడు నెలకొన్న రాజకీయ పరిస్థితులను గమనించి పవనే ముందు పొత్తును ప్రకటించారన్నారు. బీజేపీ కూడా కలిసిరావడంతో భారీ విజయం సాధించామన్నారు సీఎం చంద్రబాబు. ఇదే క్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్?ను ఉద్దేశిస్తూ చురకలు అంటించారు. ప్రతిపక్ష నాయకుడికి సభకు వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. గతంలో ఏమైనా మంచి పనులు చేసి ఉంటే చెప్పేందుకు ధైర్యం ఉంటుందన్నారు. అయితే గతంలో ఏమీ చేయలేదు కాబట్టి అసెంబ్లీకి రాకుండా ఢిల్లీలో రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగానే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆనందించారు. రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించడంతోపాటూ రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కట్టుబడి ఉన్నందుకు అభినందించారు.

## జీవిఎంసి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.సంపత్ కుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర ప్రజల ఆకాంక్షకు, నగర అభివృద్ధికి అనుగుణంగా పనిచేస్తానని జీవిఎంసి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.సంపత్ కుమార్ పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాంబర్లో నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

ముందుగా కమీషనర్ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా జీవిఎంసి కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కు కమిషనర్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ నగరం ఎంతో సుందరమైనదని, ఇక్కడ ప్రజలు చాలా సౌమ్యులని, 25 లక్షల జనాభా కలిగిన మహా విశాఖ నగరానికి జీవిఎంసి కమిషనర్ గా నాకు మంచి అవకాశం వచ్చిందని, దీనిని నేను సద్వినియోగం చేసుకుంటానని, ఇక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకొని పని చేస్తానని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ మిషన్ డైరెక్టర్ గా ఉన్న సమయంలో విశాఖ నగరంలో పర్యటించడం జరిగినదని, నగరంలో లెగసీ వేస్ట్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతూ, స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగరాన్ని మొదటి ర్యాంకులో నిలిచే విధంగా కృషి చేస్తానని తెలిపారు. విశాఖ సమస్యలు ఒక్కొక్కటి తెలుసుకొని వాటిని ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రాజెక్టులను ముందుగా తెలుసుకొని వాటిని పూర్తి చేసేలా కృషి చేస్తానని, విశాఖ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా, తనకున్న ఒకే ఒక లక్ష్యం రెస్పాన్స్ సివిక్ బాడిగా విశాఖ నగర మార్పుకు 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులను పూర్తి చేస్తామన్నారు. ఉద్యోగులు, అధికారులను క్రమశిక్షణతో నడిపిస్తానని ప్రతి నెలలో రెండు, మూడు రోజులు ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించి ఉద్యోగులకు సమయం కేటాయిస్తానని, వారి సమస్యలను వీలైనంతవరకు వెంటనే పరిష్కారం అయ్యేలా చూస్తానని తెలిపారు. అంతేకాకుండా మీడియా ప్రతినిధులు తీసుకొచ్చిన ప్రతి సమస్యను, మీడియా యొక్క (మిగతా 2లో)

## యువత కలలు నెరవేర్చేలా బడ్జెట్: ప్రధాని మోదీ



కేంద్ర బడ్జెట్ 2024 ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి సమర్పించిన బడ్జెట్ ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు.. ఈ బడ్జెట్ పేద-మధ్యతరగతి వర్గానికి సాధికారత కల్పిస్తుందని తెలిపారు. దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్ అంటూ కొనియాడారు. గత 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని.. ఈ బడ్జెట్ పేద-మధ్యతరగతి వర్గాల సాధికారత కోసమేనని తెలిపారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ను లోక్ సభలో ప్రవేశపెట్టిన అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ యువత నైపుణ్యాలను పెంచే బడ్జెట్ అంటూ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇచ్చే బడ్జెట్ అని.. దేశ ఆర్థిక వృద్ధికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తయారీ రంగంలో భారత్ ప్రపంచ హబ్‌గా మారుతుందన్నారు. ముద్ర రుణాలను రూ.20 లక్షలకు పెంచామని.. కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ కల్పన జరుగుతుందని తెలిపారు. రక్షణ రంగంలో ఆత్మ నిర్భరత కోసం ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందన్నారు. మధ్య తరగతిపై ట్యాక్స్ భారాన్ని తగ్గించామని.. టిడిఎస్ నిబంధనలు సరళీకృతం చేశామని తెలిపారు. పేదల కోసం మూడు కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. బడ్జెట్‌లో రైతులకు పెద్దపీట వేశామని.. దేశంలో కూరగాయల ఉత్పత్తి పెంపునకు క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని వివరించారు.

యువత కలలు నెరవేర్చేలా బడ్జెట్ ఉందని ప్రధాని మోదీ వివరించారు. నైపుణ్యాభివృద్ధికి బడ్జెట్‌లో (మిగతా 2లో)

## కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 24వ మహాజన సభ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ది మహారాజా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 24వ మహాజన సభ మంగళవారం ఉదయం క్షత్రియ కళ్యాణ మండపం, సీతమ్మ ధార లో జరిగినది. ఈసభ లో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యం. రామకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరము అనగా 31 మార్చి 2024 నాటికి బ్యాంకు రూ.265.96 కోట్లు డిపాజిట్లు, రూ. 177.33 కోట్ల ఋణములు ఇచ్చి, రూ. 443.29 కోట్లు వ్యాపారం కలిగి ఉన్నామని తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరములో రూ.4.02 కోట్ల రూపాయలు స్థూల ఆదాయం ను ఆర్జించగా రూ.1.02 కోట్ల రూపాయలు ఆదాయపు పన్ను చెల్లించి, రూ.3.00 కోట్లు నికర ఆదాయం ఆర్జించాం. బ్యాంక్ మూలధనం రూ.14.15 కోట్లు, రిజర్వ్‌లు మరియు ప్రావిజన్ లు కలిపి రూ.16.19 కోట్లతో, నికర విలువ రూ.27.76 కోట్లుగా కలదు. 2023-24 ఆర్థిక సంవత్సరము నకు సభ్యుల హర్షామోదములతో వాటాదారులకు 14% డివిడెండును ప్రకటించినట్లు తెలియజేశారు. మార్చి 31, 2025 నాటికి రూ.475 కోట్లు




వ్యాపారం చేయటానికి లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలియచేసినారు. ప్రస్తుతం అనగా 21 జూలై 2024 వరకూ బ్యాంకు రూ.272.40 కోట్లు డిపాజిట్లు, రూ.191.78 కోట్ల ఋణములు ఇచ్చి, రూ.464.17 కోట్లు వ్యాపారం కలిగి ఉన్నామని తెలియజేశారు.

ఈ మహాజన సభకు మన బ్యాంక్ మొట్ట మొదటి సభ్యులు అయినటువంటి కేంద్ర మాజీ పౌర విమానయానా శాఖామాత్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరై మనల్ని దీవించటము మాకు చాలా సంతోషంగా ఉందని వ్యవస్థాపక అధ్యక్షులు రామ కృష్ణం రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా మా పాలక వర్గం తరపున వారికి ప్రత్యేకంగా మా ధన్యవాదములు తెలిపారు. ఈ సభకు చైర్మన్ - పైడా ఎడ్యుకేషనల్ అకాడమీ, పైడా కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ - NAFCUB, చైర్మన్ - తెలంగాణా స్టేట్ కో-ఆప్ అర్బన్ బ్యాంక్స్ ఫెడెరేషన్, అధ్యక్షులు - ది ఆదర్శ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, జి. మదన గోపాల స్వామి , పూర్వ పి.ఎఫ్. కమీషనర్ యస్. వి. యస్,యస్. రామ చంద్ర రాజు, ఆత్మీయ అతిధులుగా హాజరయ్యారు. వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. బ్యాంకు (మిగతా 2లో)

# "ఏ.పి. ని కనికరించిన కేంద్ర బడ్జెట్"

అసాధ్యుడు, అనితర సాధ్యుడు చంద్రబాబు నాయుడు అనడానికి నిలువెత్తు నిదర్శనమే నేడు కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ 2024.

కూటమికి పట్టం కట్టిన మన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని ఎన్‌డీఏ ప్రభుత్వం.

బాబు, పవన్‌ల స్నేహ హస్తంకు అభయ హస్తం అందచేస్తూ 'నమో' నేటి బడ్జెట్‌లో వరాల జల్లులు ఏపీ కి కేటాయించి, తన మాట నిలబెట్టుకున్నారు.

అమరావతికి 15 వేల కోట్లు ఇప్పుడు కేటాయించి అవసరం ఐతే మరిన్ని నిధులు మాత్రమే కాదు వివిధ సంస్థల నుండి సహాయం అందచేత.

పోలవరం కీలకం దాని పూర్తికి తగిన సంపూర్ణ సహకారం. వెనుకబడ్డ 8 జిల్లాలకు, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర నిధుల కేటాయింపు.

ఏపీ లో పరిశ్రమలు ఏర్పాటుకు తోడ్పాటు. విశాఖ, చెన్నై పారిశ్రామిక కారిడార్ కు, అలాగే కొప్పర్తి, ఓర్వకల్లు ఇలా



ఎన్నో వరాల జల్లులు నిర్మలా సీతారామ్ నోట జాలువారాయి. అభినందనలు మన ప్రియతమ చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్‌లకు, ముక్త కంఠంతో.

డా. నండూరి రామక్రిష్ణ

# ఏపీకి కేంద్రం మొండి చేయి

## మరోసారి మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం : సిపిఐ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఐ విమర్శించింది.

కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఐ శ్రేణులు విశాఖ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వద్ద మంగళవారం సాయింత్రం నిరసన నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు మాట్లాడుతూ 47.65 లక్షల కోట్లు అంచనా తో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి రాజధాని అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు కేటాయించినట్టు చెబుతున్నా అది నమ్మశక్యం కాదని పేర్కొన్నారు. అత్యంత ముఖ్యమైన పోలవరం కోసం ఒక రూపాయ కేటాయింపు లేదని మండి పడ్డారు.

2019 ఎన్నికలు ప్రచారం సందర్భం గా విశాఖలోనే స్వయంగా ప్రధాన మంత్రి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటన నేటికి కార్యరూపం దాల్చలేదని ఈ బడ్జెట్ లో కూడా నిధులు, విధులు ప్రకటన చెయ్యక పోవడం అన్యాయమని పేర్కొన్నారు.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా కాపాడుతామని గాని, సైల్ లో విలీనం చేస్తామనిగాని ప్రకటించకపోవడం మరోసారి ఆంధ్రప్రదేశ్ ని ముఖ్యంగా ఉత్తరాంధ్రని మోసం చెయ్యడమేనని విమర్శించారు త్వరలో బీహార్, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్ తదితరరాష్ట్రాల్లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించాటాన్నారు.

విభజన హామీలు అమలు చేస్తామని అనడమే తప్ప పోలవరం ప్రాజెక్టు కు నిధులు ఎంత ఇస్తారు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు అనే స్పష్టత లేదన్నారు.

వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయల సీమ జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకుంటామని హామీలు మరొకసారి మభ్యపెట్టాలని చూస్తున్నారని అన్నారు. కేంద్రం చేసిన ఈ ద్రోహనికి మన రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా స్పందించాలని డిమాండు చేశారు.

ఇకమీదట ఎవరైనా 15 ఏళ్ళు దాటిన స్థిరాస్తులు అమ్మితే 12.5 శాతం పన్నులు చెల్లించాలని కొత్తగా పెట్టారని, ఆదాయపన్ను మిన హాయింపు 6లక్షలు నుండి 3 లక్షలకు తగ్గించారని ఇది పేద మధ్య తరగతి ప్రజలకు తీవ్ర నష్టమని అన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, ఎస్ కె రెహమాన్, పి చంద్రశేఖర్, ఆర్ శ్రీనివాసరావు నాయకులు జె డి నాయుడు, ఎస్ నాగభూషణం, వై రాంబాబు, ఎన్ శ్రీనివాస్, సీహెచ్ కాసుబాబు, ఎ ఆదినారాయణ, ఎం శ్రీనివాసరావు, కె తిరుపతిరావు, వి నల్లయ్య తదితరులతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాంగం

బుధవారం 24 -07-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. తదియ ఉ. 10.42 |
| నక్షత్రం | : శతభిషం రా. 10.49 |
| వర్జ్యం | : ఉ. 06.31 ల 08.02 |

## వీఎంఆర్‌డీఏ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె.ఎస్. విశ్వనాథన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా నూతనంగా నియమించబడ్డ కె.ఎస్. విశ్వనాథన్, ఐఏఎస్, బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భముగా జాయింట్ కమిషనర్ రవీంద్ర, కార్యదర్శి కీర్తి, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, డిఎఫ్ఓ శాంతి స్వరూప్, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, సియుపి సంజయ రత్నకుమార్ పలువురు అధికారులు, సిబ్బంది మెట్రోపాలిటన్ కమిషనర్ ను మర్యాదపూర్వకముగా పుష్పగుచ్ఛములతో కలిసి అభినందనలు తెలిపారు.

తదుపరి పరిపాలన విభాగము మరియు అర్బన్ ఫారెస్ట్రీ విభాగపు సమీక్షాసమావేశంలో పాల్గొని ఆఆ విభాగముల సిబ్బంది వివరాలు, విధివిధానాలను కార్యదర్శి కీర్తి మరియు డిఎఫ్ఓ శాంతి స్వరూప్ లను అడిగి తెలుసుకున్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చినగదిలి పరిధిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హారేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా మంగళవారం ఉదయం వివిధ పార్టీల ప్రతినిధులు, స్థానిక అధికారులతో కలిసి గోదాములను సందర్శించారు. అక్కడ పరిస్థితిని గమనించారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. భద్రతా పరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని, అప్రమత్తంగా ఉండాలని అక్కడి అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడ లాగ్ బుక్ లో సంతకం చేశారు. ఆయన వెంట వివిధ పార్టీల నేతలు, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఎలక్షన్ సెల్ అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు ఆయన వెంట ఉన్నారు.

# భద్రత, మౌలిక సదుపాయాలు మరియు పరిశోధన మరియు అభివృద్ధి పెద్దపీట వేశారు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వ్యవసాయానికి కేటాయింపులు, ఉపాధి, నైపుణ్యం, సామాజిక న్యాయం, తయారీ, సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన రంగాలకు ప్రాధాన్యతనిస్తామన్న ఆర్థిక మంత్రి హామీని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఎఫ్ఎపిసిసిఐ) అధ్యక్షుడు మల్లిఖార్జునరావు కంకటాల పత్రికా ప్రకటనలో ప్రశంసించారు. భద్రత, మౌలిక సదుపాయాలు మరియు పరిశోధన మరియు అభివృద్ధి పెద్దపీట వేశారు.

అమరావతి రాజధానికి ఆర్థిక మంత్రి రూ.15 వేల కోట్లు కేటాయించడం, పోలవరం ప్రాజెక్టు పూర్తికి అదనపు నిధులు, ఉత్తరాంధ్ర , ప్రకాశం జిల్లా, రాయలసీమకు ప్రత్యేక ఆర్థిక గ్రాంట్లు, కొప్పర్తిలో నీరు, విద్యుత్, రైల్వేలు, రోడ్లకు నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్ కోసం ఇండస్ట్రియల్ నోడ్, డెవలప్‌మెంటల్ ఫండ్‌తో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు ఊతం లభిస్తుంది.

దీర్ఘకాలిక అభివృద్ధికి బడ్జెట్‌లో మౌలిక సదుపాయాలు, తయారీ, నైపుణ్యం కీలకాంశాలుగా ఉన్నాయని కొనియాడారు. ఈ కేటాయింపులు భారతదేశాన్ని గ్లోబల్ లాజిస్టిక్స్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌హౌస్‌గా స్థాపించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. స్థానిక ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో ఎమ్ఎస్ఎంఇలకు సహాయపడటానికి ఇ-కామర్స్ ఎగుమతి హబ్‌లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం యొక్క చొరవ కూడా ఆవిష్కరణల ద్వారా వృద్ధిని పెంచడానికి ఒక ముఖ్యమైన చర్యగా పరిగణించబడుతుందని ఆయన ప్రశంసించారు. ఎమ్ఎస్ఎంఇల ఆర్థిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మరియు రుణాలు తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో గణనీయమైన పురోగతిని కూడా ఆయన అభినందించారు. ట్రెండ్స్ ప్లాట్‌ఫారమ్‌లో ఎక్కువ స్వీకరించదగిన కొనుగోలుదారుల కోసం థ్రెషోల్డ్‌ను తగ్గించడం ద్వారా ఎమ్ఎస్ఎంఇల కోసం రిసీవబుల్స్ డిస్కౌంట్ కోసం మార్కెట్‌ను విస్తృతం చేయడానికి ప్రభుత్వ చొరవను కూడా ఆయన స్వాగతించారు. మెరుగైన లిక్విడిటీ ఎమ్ఎస్ఎంఇలు తమ వర్కింగ్ క్యాపిటల్‌ను మెరుగ్గా నిర్వహించడంలో మరియు వారి వృద్ధి ఆకాంక్షలకు నిధులు సమకూర్చడంలో సహాయపడతాయి.

ఎమ్ఎస్ఎంఇల ఉత్పాదకతను పెంచడానికి వడ్డీ లేకుండా పరికరాలు మరియు టూల్‌ల కొనుగోలు కోసం ఎమ్ఎస్ఎంఇ రంగానికి క్రెడిట్ లభ్యత. హాస్పిటాలిటీ మరియు టూరిజం రంగాన్ని ప్రస్తావిస్తూ, జిఎస్‌టి హేతుబద్ధీకరణ, మౌలిక సదుపాయాల హోదా మంజూరు మరియు వ్యాపారాన్ని సులభతరం చేయడానికి విధాన సంస్కరణలు వంటి ఈ రంగాల సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన కొన్ని నిర్మాణాత్మక మార్పులను ఆర్థిక మంత్రి ప్రతిపాదించి ఉండవచ్చు.

మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరిన్ని పారిశ్రామిక ఉద్యానవనాలు మరియు జోన్‌ల అభివృద్ధి, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి మరియు మతపరమైన పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై మొత్తం దృష్టితో సహా బడ్జెట్‌లోని సానుకూల అంశాలను కూడా రావు అంగీకరించారు, ఈ రంగానికి అదనంగా కొన్ని క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కోవడంలో ఇది సహాయపడుతుంది. వ్యక్తిగత ఆదాయపు పన్ను యొక్క హేతుబద్ధీకరణ మరియు మధ్యతరగతికి ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం.

(మొదటి పేజీ తరువాయిలు)

## నిర్మలమ్మ బడ్జెట్‌పై హర్షాతిరేకాలు

రూ.3-6 లక్షల శ్లాబులో 5 శాతంగా పన్ను ఉండేది. ఇప్పుడు ఆ పరిమితిని రూ.7 లక్షలకు పెంచారు. ఆ మేర శ్లాబుల్లో స్వల్ప మార్పు చేశారు. గతంలో రూ.6-9 లక్షల శ్లాబుకు 10 శాతం పన్ను ఉండేది. అది కూడా రూ.7-10 లక్షలకు మారింది. దీంతో రూ.10 లక్షల వార్షికాదాయం ఉన్న వారికి 10 శాతం పన్ను వర్తించనుంది. ఈ మార్పులు పాత పన్ను విధానం ఎంచుకునే వారికి వర్తించవు.

పెన్షనర్లకు ఇదే తరహా ఊరట కల్పించారు. పెన్షనర్లకు రూ.15వేలుగా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.25వేలకు పెంచారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మూడింట రెండొంతుల మంది కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్నారని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఆ ఏడాది 8.61 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయని తెలిపారు.

**కొత్త శ్లాబులు ఇలా..**

సున్నా నుంచి రూ.3 లక్షల వరకు పన్ను సున్నా
రూ.3-7 లక్షల వరకు 5 శాతం పన్ను
రూ.7-10 లక్షల వరకు 10 శాతం పన్ను
రూ.10-12 లక్షల వరకు 15 శాతం పన్ను
రూ.12- 15 లక్షల 20 శాతం పన్ను
రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను

### అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు

రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ను గట్టెక్కించేలా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం వివిధ అభివృద్ధి ఏజెన్సీల ద్వారా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తాం" అని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ (%చీఱఅతీఖఱఝశ్రీఖ రాశ్‌ప్రఖుతీఖఝఖఅ%) ప్రకటించారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు.

విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ - చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని తెలిపారు.

### ఫోన్లు, బంగారం మరింత చౌక..

పారిశ్రామిక రంగానికి ఊతమిస్తూ.. దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈసారి బడ్జెట్ 2024-2025లో కస్టమ్స్ డ్యూటీపై భారీగా కోతలు విధించింది. ఫలితంగా ఎలక్ట్రానిక్, విలువైన లోహాలు, కీలక ఔషధాల ధరలు కొంతమేరకు తగ్గనున్నాయి. మరికొన్ని వస్తువులపై మాత్రం ఈ డ్యూటీని పెంచారు.

**ఆభరణాలు మరింత చౌక..**

గత కొన్నేళ్లుగా నగలు, వజ్రాల ఎగుమతి వ్యాపారులు ప్రభుత్వానికి చేస్తున్న డిమాండ్ ఇప్పుడు నెరవేరింది. బంగారంపై ఉన్న బేసిక్ కస్టమ్స్ డ్యూటీని ఈసారి బడ్జెట్‌లో తగ్గించారు. పుత్తడి, వెండి వస్తువులు, కడ్డీలపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి కుదించారు. ఇక ప్లాటినమ్, పల్లాడియం, ఓస్మియుమ్, రుథేనియం, ఇరీడియంపై 15.4 శాతం నంచి 6.4 శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయంతో భారత్ నుంచి పుత్తడి ఆభరణాల ఎగుమతులు పెరుగుతాయని ఆశిస్తున్నారు. తక్కువకు ముడిబంగారం కొనుగోలు చేసి.. దేశీయంగా దానికి అదనపు విలువను జోడించి విక్రయించే అవకాశాలు మెరుగయ్యాయి.

**భారీగా పతనమైన పుత్తడి ధరలు**

బడ్జెట్ ఎఫెక్ట్ అప్పుడే పుత్తడిపై పడింది. బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటనతో బంగారం మార్కెట్లో ధరలు భారీగా పతనం అయ్యాయి. మధ్యాహ్నానికి ఎంసీఎక్స్‌లో 10 గ్రాముల బంగారం ధర ఒక దశలో రూ.4,000 తగ్గి రూ.68,500కు చేరుకుంది. వెండి కూడా కిలో రూ.2,500 తగ్గి రూ.84,275 వద్ద ట్రేడవుతోంది.

**ఆర్థిక మంత్రి ఏం చెప్పారు..**

క్యాన్సర్ రోగులకు ఊరటనిచ్చేందుకు వీలుగా మరో మూడు కీలక ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని పూర్తిగా తొలగించారు.

మొబైల్ ఫోన్, మొబైల్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పీసీబీఏ), మొబైల్ ఛార్జర్‌పై డ్యూటీని 15 శాతానికి తగ్గించారు. దేశీయంగా మొబైల్ ఫోన్ల తయారీ మూడు రెట్లు పెరగ్గా.. ఎగుమతులు 100 రెట్లు పెరిగాయి. తాజా నిర్ణయాలతో అది మరింత ఊపందుకొంటుందని భావిస్తున్నారు.

పారిశ్రామిక, ఎలక్ట్రానిక్స్ సహా పలు రంగాల్లో వాడే 25 అరుదైన ఖనిజాలపై కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు ఇచ్చారు. వీటిల్లో నికెల్, బ్లాస్టర్ కాపర్, నికెల్ కాథోడ్ ఉన్నాయి. ఇవికాక మరో రెండింటిపై 2.5శాతం తగ్గించారు. వీటిల్లో కాపర్ స్క్రాప్ ఉంది. వ్యూహాత్మక, ముఖ్య రంగాలకు ఖనిజాలను అందుబాటులోకి తెచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు.

బ్రూడ్‌స్టాక్స్, పాలీచాట్స్ వార్మ్, రొయ్యలు, చేపల ఫీడ్‌పై కస్టమ్స్ డ్యూటీ 5 శాతానికి కుదింపు.

ఫిల్లింగ్ మెటీరియల్‌గా వాడే బాతు ఈకలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు.

మిథలిన్ డైఫినైల్ డైసోసైనెట్‌పై డ్యూటీని 7.5-5 శాతానికి కుదింపు.

కనెక్టర్ల, రెసిస్టర్లు తయారుచేసే ఆక్సిజన్ ఫ్రీ కూపర్‌పై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు.

టెలికామ్ రంగంలో వినియోగించే కొన్ని రకాల పరికరాల్లోని పీసీబీఏ కస్టమ్స్ డ్యూటీ 10 నుంచి 15 శాతానికి చేరింది. దేశీయంగా తయారీ పరిశ్రమను పోత్సహించేందుక ఈ నిర్ణయం తీసుకొన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం వీటిపై కస్టమ్స్ డ్యూటీని పెంచుతోంది. ఈ నిర్ణయం టెలికం కంపెనీలపై భారం మరింత పెంచనుంది. సెల్యూలర్ ఆపరేటర్స్ అసోసియేషన్ కొన్నేళ్లగా వీటిపై పన్నులు తగ్గించాలని కోరుతుండటం గమనార్హం.

## జివిఎంసి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.సంపత్ కుమార్

ఫీడ్ బ్యాక్ ను తెలుసుకుంటానని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు పూర్తి సమాచారం అందేలా చూస్తానని కమీషనర్ తెలిపారు.

అనంతరం జివిఎంసి డిప్యూటీ మేయర్లు, ఫ్లోర్ లీడర్లు, పలువురు కార్పోరేటర్లు, జివిఎంసి ఉన్నతాధికారులు, ఉద్యోగులు, పత్రికా ప్రతినిధులు కమీషనర్ ను కలసి పుష్ప గుచ్చాలను అందించారు.

## సరికొత్త శక్తినిస్తుంది.. యువత కలలు నెరవేర్చేలా బడ్జెట్: ప్రధాని మోదీ

పెద్దపీట వేశామని తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధికి బడ్జెట్ ఉపయోగపడుతుందన్నారు. మధ్య తరగతికి భరోసా ఇచ్చే బడ్జెట్ ఇది అని..మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేశామని తెలిపారు. చిరువ్యాపారులు, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కొత్తబాటలు వేశామని తెలిపారు.

ఈ బడ్జెట్‌లో, ప్రభుత్వం 'ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ను ప్రకటించిందని.. ఇది అనేక ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు సహాయపడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ పథకం కింద, కొత్తగా వర్క్‌ఫోర్స్‌లోకి ప్రవేశించే వారికి ప్రభుత్వం మొదటి జీతం ఇస్తుందన్నారు. గ్రామాల నుండి యువత అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రాం కింద దేశంలోని అగ్రశ్రేణి కంపెనీల్లో పని చేయగలరంటూ పేర్కొన్నారు.

## కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 24వ మహాజన సభ

డైరెక్టర్లు, ఖాతాదారులు మరియు వాటాదారులు హాజరైనారని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యమ్. రామకృష్ణంరాజు, జనరల్ మేనేజర్ యన్.యన్. సత్యనారాయణ తెలియజేశారు.

ఈ మహాజన లో ప్రత్యేకంగా ది మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ను ది ఆదర్శ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు తో విలీనము చేయుటకొరకు, తదనంతరం స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా ఆవిష్కరించుట కొరకు సభ్యుల హర్షమోదముల తో తీర్మానం పొందటమైందని తెలియజేశారు.

ది మహారాజా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు విశాఖపట్నంలో గత 24 సంవత్సరములుగా ద్వారకానగర్ లో ప్రారంభించబడి తదనంతరం గాజువాక, బుచ్చిరాజుపాలెం, మధురవాడ, ఎం.వి.పి. కోలనీ, సుజాతనగర్, కాకినాడ భానుగుడి జంక్షన్, కూర్మన్నపాలెం ప్రారంభించబడినవి. ఇప్పటి వరకూ 8 శాఖలతో, 5 ఏటీఎంలతో 9 మంది బోర్డు ఆఫ్ డైరెక్టర్లుతో, ఆరుగురు బోర్డు ఆఫ్ మేనేజ్ మెంట్ సభ్యులు, లీగల్ అడ్వైజర్లు, ఆడిట్ సలహాదారులు, మరియు 80 మంది సిబ్బందితో బ్యాంకు అభివృద్ధి చెందుతూ ఉన్నది అని తెలియజేశారు.

ఏటీపీ 2024-25 వ సంవత్సరమునకు మన బ్యాంకుకు రెండు శాఖలను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారు అనుమతిని ఇవ్వగా వాటిని త్వరలో తుని, అనకాపల్లి లో ప్రారంభిస్తున్నట్లు తెలియ చేసినారు. వీటితో పాటుగా FSWM కేటగిరీ ఒకటి, ఈ సంవత్సరము ఏటీపీ 2025-26 లో విశాఖపట్నం, ఏలూరు, రామచంద్రపురం, మలికిపురం, రాజమహేంద్రవరం, పాలకొల్లు లో రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా అనుమతి ని పొంది రాబోవు సంవత్సరములో ప్రారంభిస్తామని తెలియ చేసినారు.

డిపాజిట్లపై ప్రస్తుతం డిపాజిట్ ఇన్సురెన్స్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ డి.ఐ.సి.జి.సి వారు 5 లక్షల రూపాయల వరకూ ఇన్సూరెన్స్ సౌకర్యం కలగచేయుచున్నారు.

సామాజిక బాధ్యతగా సభ్యుల పిల్లలకు ప్రోత్సాహకాలు ఐదు వేల రూపాయల చొప్పున, సిబ్బంది పిల్లలకు చదువుల నిమిత్తం పది వేలు రూపాయలు నగదు ప్రోత్సాహకాలు, అంతే కాకుండా ఇద్దరు విద్యార్థులకు లాప్టాప్ ఇవ్వటము జరిగినదని తెలిచేసినారు. యువత కు ఎంతగానో ఉపయోగపడే "విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ" కి 1 లక్ష రూపాయలు, లయన్స్ కాన్సర్ హాస్పిటల్, సీతమ్మధార వారికి 1 లక్ష రూపాయలు, కె.ఎస్.ఎస్. బుద్ధం వారికి 3 లక్షల 50 వేలు రూపాయలు, రామానుజ పీఠం వారికి 50 వేలు, క్షత్రియ సంక్షేమ సమితి వారికి 50 వేలు రూపాయలు సహకారము అందచేసినట్లు తెలియజేశారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 24-07-2024

## ఆధ్యాత్మికత అనేది ఒక నిర్దిష్టమైన మార్గం

ఆధ్యాత్మికత అంటే ఏదైనా ప్రత్యేక సాధన కాదు. ఇది ఒక నిర్దిష్ట మార్గం. అక్కడికి చేరుకోవడానికి, చేయవలసినవి చాలా ఉన్నాయి. ఇది మన ఇంట్లో తోట లాంటిది. ఒక మొక్క యొక్క నేల, సూర్యకాంతి లేదా కాండం ఒక నిర్దిష్ట మార్గంలో ఉంటే, అది పువ్వులు ఇవ్వదు, మీరు ఏదైనా చేయాలి. ఆ విషయాలు మీరు చూసుకోవాలి. కాబట్టి మీరు మీ శరీరం, మనస్సు, భావోద్వేగాలు మరియు శక్తులను ఒక నిర్దిష్ట స్థాయి పరిపక్వతకు పెంపొందించుకుంటే, మీలో ఇంకేదో వికసిస్తుంది - అదే ఆధ్యాత్మికత. మీ హేతువు అపరిపక్వంగా ఉన్నప్పుడు, అది ప్రతిదానిని అనుమానిస్తుంది. మీ హేతుబద్ధత పరిపక్వం చెందినప్పుడు, అది ప్రతిదీ పూర్తిగా భిన్నమైన కాంతిలో చూస్తుంది.

ఏ మానవుడైనా తనకంటే పెద్దదాన్ని అనుభవించినప్పుడల్లా, దానిని చూసే సాంప్రదాయ పద్ధతి ఏమిటంటే, "ఇతనే దేవుడు..." భగవంతుని యొక్క మొత్తం ఆలోచన అంతే - మీ కంటే పెద్దది ఏదైనా. అది మానవుడు కావచ్చు లేదా అనుభవం కావచ్చు లేదా ప్రకృతిలోని కొన్ని అంశాలు కావచ్చు. అయితే ఇది ఆధ్యాత్మికమా? లేదు, ఇది కేవలం జీవితం. నేను " జీవితం " అని చెప్పినప్పుడు , నేను దానిని చిన్న విషయంగా కొట్టిపారేయడానికి ప్రయత్నించడం లేదు. ఇది గొప్ప విషయం. జీవితం మీకు అఖండమైన, శక్తివంతమైన, ఆనందకరమైన అనుభవంగా మారినప్పుడు మాత్రమే, దీన్ని ఏమి సృష్టించగలదో మీరు తెలుసుకోవాలనుకుంటున్నారు.

మీరు సృష్టి యొక్క ప్రక్రియ లేదా మూలాన్ని తెలుసుకోవాలనుకుంటే, మీకు సృష్టిలో అత్యంత సన్నిహిత భాగం మీ స్వంత శరీరం, కాదా? ఇక్కడ ఒక బందీ సృష్టికర్త ఉన్నాడు, మీలో చిక్కుకున్నారు. మీరు అతనిని ఇక్కడ మిస్ చేయకూడదు. మీరు అతనిని ఇక్కడ కోల్పోకపోతే, మీలో ఉన్న సృష్టి యొక్క మూలం మీకు తెలిస్తే, మీరు ఆధ్యాత్మికం.

**దేవునిపై నమ్మకం మనల్ని ఆధ్యాత్మికంగా మారుస్తుందా?**

నాస్తికుడు ఆధ్యాత్మికంగా ఉండలేడు. కానీ ఆస్తికుడు కూడా ఆధ్యాత్మికంగా ఉండలేడని మీరు అర్థం చేసుకోవాలి. ఎందుకంటే నాస్తికుడు మరియు ఆస్తికుడు వేర్వేరు కాదు . దేవుడు ఉన్నాడని ఒకరు నమ్ముతారు, మరొకరు దేవుడు లేడని నమ్ముతారు. ఇద్దరూ తమకు తెలియని విషయాన్ని నమ్ముతున్నారు. మీకు తెలియదని, అది మీ సమస్య అని ఒప్పుకునేంత చిత్తశుద్ధి మీకు లేదు. కాబట్టి ఆస్తికులు మరియు నాస్తికులు వేర్వేరు కాదు. ఒకే వ్యక్తులు భిన్నంగా ఉండేలా చర్యలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక అన్వేషకుడు ఆస్తికుడు కాదు లేదా నాస్తికుడు కాదు. తనకు తెలియదని గ్రహించి వెతుకుతున్నాడు.

మీరు ఏదైనా విశ్వసించిన క్షణం, మీరు అన్నిటికీ అంధులవుతారు. గ్రహం మీద ఉన్న మొత్తం సంఘర్షణ మంచి మరియు చెడుల మధ్య కాదు, ఎందుకంటే వారు దానిని ప్రదర్శించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ఎల్లప్పుడూ ఒక వ్యక్తి యొక్క నమ్మకం మరియు మరొక వ్యక్తి యొక్క నమ్మకం. విశ్వాసం యొక్క అవసరం ఆధ్యాత్మికం కంటే మానసికమైనది. మీరు దేనినైనా అంటిపెట్టుకుని ఉండాలనుకుంటున్నారు, మీరు సురక్షితంగా ఉండాలనుకుంటున్నారు, మీకు అన్నీ తెలిసినట్లు మీరు భావిస్తారు. ఇది చాలా అపరిపక్వమైన మనస్సు నుండి వస్తుంది. ఈ ఉనికి గురించి మీకు ఏమీ తెలియకపోతే సమస్య ఏమిటి. నిజానికి నీకు ఏమీ తెలియదు. ఇది అందంగా ఉంది! మరియు మీ చేతుల్లో ఉన్న మీలో మిమ్మల్ని మీరు అందంగా మరియు ఆనందంగా ఎలా మార్చుకోవాలో మీరు చూస్తారు .

**ఆధ్యాత్మిక అనుభవం అంటే ఏమిటి?**

సముద్రానికి లేదా పర్వతానికి వెళ్లి అనుభూతిని పొందడం చాలా అందంగా ఉండవచ్చు, మీరు ప్రపంచాన్ని ఎలా ఆస్వాదించాలి, కానీ మీరు అర్థం చేసుకోవాలి, సముద్రంలో ఉన్న చేపలు దానిని ఆధ్యాత్మిక అనుభవంగా భావించవు లేదా పర్వత మేకలు భావించవు. పర్వతం ఒక ఆధ్యాత్మిక అనుభవంగా భావిస్తారు ఎందుకంటే అవి అన్ని సమయాలలో ఉంటాయి. మీరు వారిని నగరానికి తీసుకువస్తే, అది ఆధ్యాత్మిక అనుభూతి అని వారు అనుకోవచ్చు. ఇది మీలోని అడ్డంకిని బద్దలు కొట్టడం - మీలో ఏదో విరిగిపోయింది. మీరు షెల్‌లో ఉన్నారు. ఇది విరిగిపోయి పెద్ద షెల్ అయింది. నేను చెప్పేదేమిటంటే, మీరు పెద్ద పెంకు అలవాటు చేసుకుంటే, ఇది మునుపటిలాగే అనిపిస్తుంది.

కాబట్టి మీరు అపరిమితంగా మారాలని కోరుకుంటే మరియు మీరు భౌతికత ద్వారా దానిని ప్రయత్నించడానికి ప్రయత్నిస్తుంటే, మీరు తప్పనిసరిగా విడతల వారీగా అనంతం వైపు వెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు. మీరు 1, 2, 3, 4, 5 మరియు ఒక రోజును అనంతం వరకు లెక్కించగలరా? మీరు అంతులేని లెక్కింపు మాత్రమే అవుతారు. అది మార్గం కాదు. భౌతిక మార్గాల ద్వారా, మీరు ఎప్పటికీ అనంతమైన ప్రకృతిని చేరుకోలేరు. ప్రతి మానవుడు హద్దులు లేనివాడు కావాలని చూస్తున్నాడు. అతనికి ఏది కావాలంటే అది ఇస్తే మూడు రోజులకు ఓకే. నాలుగో రోజు ఇంకేదో వెతుకుతున్నాడు. ఎవరైనా దీనిని దురాశ అని లేబుల్ చేయవచ్చు, ఇది తప్పు దిశలో ఉన్న జీవిత ప్రక్రియ అని నేను చెప్తున్నాను. మీరు అనంతమైన స్వభావాన్ని తెలుసుకోవాలంటే, మీరు తప్పనిసరిగా అనుభవించాలి, భౌతికానికి మించినదాన్ని మీరు గ్రహించాలి. మీరు సముద్రంలోకి దూకినప్పుడు, పర్వతాన్ని చూసినప్పుడు, పాట పాడినప్పుడు, నృత్యం చేసినప్పుడు, కళ్ళు మూసుకున్నప్పుడు, ఇలా అనేక విధాలుగా మీరు తాకి ఉండవచ్చు. మీరు దాన్ని తాకారు, కానీ ఇప్పుడు ప్రశ్న స్థిరత్వం.

**ఒక సాధారణ అభ్యాసం**

ఒక విషయం ఏమిటంటే, మేము మిమ్మల్ని చాలా సరళంగా ఉంచగలము, అది ఆత్మాశ్రయమైనది. నిబద్ధత లేని వాతావరణంలో ఏదైనా ఆత్మాశ్రయ సాంకేతికత మీకు బోధించబడదు. కాబట్టి మీరు చాలా నిబద్ధతతో మరియు ఏకాగ్రతతో కూడిన కొద్దిపాటి సమయాన్ని కేటాయించడానికి సిద్ధంగా ఉంటే, మేము మిమ్మల్ని ఒక సాధారణ అభ్యాసంలో ఉంచగలము, ఇక్కడ రోజుకు కేవలం 21 నిమిషాలు పెట్టుబడి పెట్టడం ( ఇన్నర్ ఇంజనీరింగ్ ), మీరు మీ రోజును చాలా అద్భుతంగా ప్రారంభించవచ్చు మీలో ఆధ్యాత్మిక అనుభవం. రోజంతా మిమ్మల్ని ప్రశాంతంగా మరియు ఆనందంగా ఉంచే అత్యంత శక్తివంతమైన అనుభవం.

అలా కాకుండా, దానిని నిలబెట్టుకోవడానికి, ప్రతి మానవుడు చేయవలసిన ఒక సాధారణ విషయం ఏమిటంటే, మీ ప్రమేయం యొక్క భావాన్ని విచక్షణారహితంగా చేయండి. మీరు ఒక వ్యక్తిని, చెట్టును లేదా మేఘాన్ని చూస్తే, మీరు సమానంగా పాల్గొంటారు. మీరు మీ స్వంత శరీరం మరియు శ్వాసతో సమానంగా పాల్గొంటారు. మీకు ఏది మంచిది అనే వివక్ష లేకుండా, మరియు మీరు జీవితంలోని ప్రతి అంశంతో సమానంగా పాల్గొంటే, మీరు నిరంతరం ఆధ్యాత్మికంగా ఉంటారు. ఆధ్యాత్మికత అంటే ఏమిటో ఎవరూ బోధించాల్సిన అవసరం లేదు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు నెం. WTG-04-VEHICLE-HR-OPTG-24
పని పేరు: రోడ్డు వాహనములు 04 (నాలుగు) నెంబర్లు (సీనియర్ DOM, సీనియర్ DOM(M), ARM/WMY & ఆపరేటింగ్ ఆఫీసర్ కొరకు విశాఖపట్నం వద్ద) అనగా ఇన్నోవా, స్కార్పియో లేదా తత్ సమానమైన వాహనములు మూడు సంవత్సరాలు (36 నెలలు) కాలంనకు రౌండ్ ది క్లాక్ బేసిస్ సరఫరా చేయుట.
ప్రకటిత విలువ: ₹ 1,02,23,856.00, బయానా: ₹ 2,01,200/-, పూర్తి చేయు కాలం: 36 నెలలు.
బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 24.07.2024
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 07.08.2024న 1500 గంటలకు
ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఎవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.
ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్ www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్, వాల్తేరు
PR-331/P/24-25

# ఇఎంఆర్ఎస్ పనులు పూర్తి చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (ఇ ఎం ఆర్ ఎస్) పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మక్కువ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ అనసభద్రలో ఇ ఎం ఆర్ ఎస్ భవన నిర్మాణ పనులు, పనసభద్రలో జరుగుతున్న ఇఎం ఆర్ ఎస్ తరగతులను పరిశీలించారు. పనసభద్రలో ఆయిల్ పామ్ క్షేత్రాలను పరిశీలించారు. పాఠశాల భవన నిర్మాణ పనులలో నాణ్యతలో రాజీ ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. వంటగది, మరుగుదొడ్లు, డార్మిటరీ తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యాన్ని గుర్తించి తదనుగుణంగా మంచాలు, ఫ్యాన్ లు, కప్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ విధిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని విపులంగా పరీక్షించి విద్యార్థుల భద్రత, రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పనసభద్రలో జరుగుతున్న ఇఎం ఆర్ ఎస్ తరగతులను, వంట గదిని పరిశీలించిన కలెక్టర్ ఆహార పదార్థాలు తయారీలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వంటకు, తాగునీటికి కలుషితం లేని నీటిని వినియోగించాలని ఆయన సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు చక్కని బోధన అందించాలని ఆయన సూచించారు. స్థానిక పిల్లలను దృష్టిలో పెట్టుకొని విద్యా బోధన ఉండాలని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి అన్ని అంశాల్లో ప్రతిభావంతునిగా తయారు కావాలని ఆయన అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో విద్యార్థులు విజయాలు సాధించాలని ఆయన పేర్కొన్నారు. పనసభద్రలో ఆయిల్ పామ్ క్షేత్రాలను పరిశీలించిన కలెక్టర్ మొక్కలను నాటారు. అంతర పంటలు వేయాలని సూచించారు. అనాస పనస వేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు తెలిపారు. వాణిజ్య పంటలు దిశగా రైతులు అడుగులు వేయాలని తద్వారా కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

గ్రామస్తులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మరగకాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. బహిరంగ మలవిసర్జన ఎక్కడా ఉండరాదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారి జె శాంతీశ్వర రావు, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎం రుక్మాంగదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూలై 28, 2024 ఆదివారం విశాఖపట్టణంలో జిల్లా స్థాయి యోగాసనాల పోటీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తేది 28 జూలై 2024 న అనగా ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి కృష్ణమందిరం, సీతమ్మధార (నార్త్ ఎక్స్టెంటేషన్) నందు యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో విశాఖ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ వారు జిల్లా స్థాయి యోగాసనాల పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ బాల బాలికలు, స్త్రీ, పురుషులకు వారివారి విభాగాలలో వేరువేరుగా జిల్లాస్థాయి ఎంపిక పోటీలను నిర్వహించబడునని జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ డా యు. రామారావుగారు శనివారం తెలియజేసారు.

ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు జూలై 26 వ తేదిలోగా క్రింద ఇవ్వబడిన కాంటాక్ట్ నెంబర్లకు ఫోన్ చేసి వారి పేర్లను నమోదు చేసుకోవలెను. 28 వ తేదీన పోటీలకు హాజరగునప్పుడు వారి ఆధార్ కార్డ్ నఖలను 3 పాస్ పోర్టు సైజ్ ఫొటోలను తప్పక తీసుకు రావలెనని తెలియజేసారు.

ఇందు ఉత్తమ ప్రతిభకు ఎంపికైన వారు సెప్టెంబరు 2024 లో విశాఖపట్నం లో జరగబోయే 49 వ యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తారని, అక్కడ నుండి ఎంపికైన వారు జాతీయస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉటుందని తెలియజేసారు.

పేర్ల నమోదు కొరకు మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9908838387, 9440301277, 9160469686, 9491766129.

## తాత్కాలిక ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): చింతపల్లి మేజర్ పంచాయతీ లోని సచి వాలయాలలో ఏర్పా టు చేయనున్న తాత్కాలిక ఆధార్ నమోదు కేంద్రాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరికి ఆధార్ అవసరమని, నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు పొందాలంటే కచ్చితంగా ఆధార్ కార్డ్ అప్డేట్ చేయించుకోవాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం పంచాయతీలోని చింతపల్లి సచివాలయం-1 లో ఈనెల 23, 24వ తేదీలలో, సచివాలయం-3లో 25వ తేదీన అలాగే సచివాలయం-2లో 26, 27 తేదీలలో ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని, ఆధార్ అప్డేట్లు చేయించుకో దలచుకున్నవారు పైన తెలిపిన తేదీలలో ఆయా సచివాలయాలలోని ఆధార్ సెంటర్లని వినియోగించుకోవాలని కోరారు. ఆధార్ సేవలతో పాటు

బర్త్ సర్టిఫికేట్ (ఫాదర్, మదర్), డాక్యుమెంట్ అప్డేషన్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ అనుసంధానం, పదవ తరగతి మార్కుల జాబితాలో పేరు మార్పు, ఆధార్ కార్డులలో జిల్లా మార్పిడి వంటి సేవలు కూడా పొందవచ్చని ఆమె తెలిపారు.

# అల్పపీడన ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండండి



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): నైరుతి రుతుపవనాలకు తోడు అల్పపీడన ప్రభావంతో మన్య ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అదే క్రమంలో సచివాలయ, వైద్య శాఖ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మన్య ప్రాంతంలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు అల్పపీడన ప్రభావంతో మరో వారం రోజులకు పైగా విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ వర్షాల ప్రభావంతో వాగులు, వంకలు పొంగిపొర్లడమే గాక పంట పొలాలన్నీ జలమయమై రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. రైతులు సకాలంలో వరి నాట్లు వేయడానికి ఉపక్రమించినప్పటికీ తుఫాను కారణంగా పంట పొలాలలో అధికంగా నీరు చేరడంతో కొంతమంది రైతులకు నాట్లు వేసుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ శాఖ అధికారులు గిరి రైతులకు తగు సూచనలు, సలహాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన గృహాలు, పంట నష్టాలపై సంబంధిత శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆమె సూచించారు. తుఫాను కారణంగా మురుగు కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోవడం వలన దోమలు వ్యాప్తి చెందడం, తద్వారా వ్యాధులు ప్రబలడం, రహదారులలో చేరిన బురద కారణంగా ప్రమాదాలు సంభవించడం జరుగుతుందన్నారు. ఇటువంటి సమయంలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వర్షపు నీరు నిలిచి ఉన్న ప్రదేశాలలో దోమల నివారణకు గంబుషియా చేపలను వదలాలని సూచించారు. అదేవిధంగా వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు వైద్యశాఖ అధికారులు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా పలు గ్రామాలలో వర్షపు నీరు పోయే మార్గం లేక గృహాలన్నీ జలదిగ్బంధంలో ఉన్నాయన్నారు. ఇటువంటి తరుణంలో త్రాగునీటి జలాలు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలంతా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడిగా ఉన్న పదార్థాలను మాత్రమే భుజించాలని, చిన్నపాటి రుగ్మతలు ప్రబలితే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జీ కే వీధి ఎంపీపీ బోయిన కుమారి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి లు ఉన్నారు.

### ఆచార్య శశిభూషణరావు ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కో ఆపరేటివ్ కార్యవర్గ సభ్యులు,డైరక్టర్లు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య శశిభూషణరావుని ఆంధ్ర యూనివర్సిటీ స్టాఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు డైరెక్టర్లు కలసి శుభాకాంక్షలు తెలియచేసారు.

అధ్యక్షులు ఆచార్య సిద్దయ్య, కార్యదర్శి ఖాదర్ బాబా, ఉపాధ్యక్షులు లక్ష్మణ బాబు, డైరెక్టర్లు డా. యుగంధర్, డా. పల్లవి, దువ్వి గోవింద్, కిలని కిరణ్, మేనేజర్ ఆర్. వెంకట రమణ, సహాయక మేనేజర్ గొలగాని అశోక్, ముకుంద దాస్ అగర్వాల్, ఆర్. కె, అప్పలరాజు తదితరులు కలసి శుభాకాంక్షలు తెలియచేసారు.

### యువకుడు ఆత్మహత్య

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోన్ 2 వ డివిజన్ పరిధి వలందపేట కు చెందిన ఓ యువకుడు ఫాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్న వైనమిది. దీనికి సంబంధించి భీమిలి సిఐ రమేష్ మంగళవారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. వలందపేట లో నివసిస్తున్న వాసుపల్లి మసేనమ్మ కు నలుగురు కుమారులు వీరిలో చివరి వాడు వాసుపల్లి ఎల్లారావు (20) ఉద్యోగం లేక ఖాళీ గా ఉంటున్నాడు. అయితే తనగదిలో ఫోన్ చూస్తానని తల్లి కి చెప్పి గదిలోకి వెళ్ళాడు. మధ్యలో పలుమార్లు మంచినీటి కోసం వంట గదిలోకి వచ్చి తిరిగి తన గదిలోకి వెళ్ళిపోతుండే వాడు. అయితే రాత్రి 9 గంటల సమయం లో భోజనానికి రా అని తల్లి మసేనమ్మ ఎల్లారావు ను పిలవగానే స్పందన లేదు. తమ్ముడు ఎంతకీ రాకపోవడం తో అతని అన్న పైడిరాజు తమ్ముడు గది వద్దకు వెళ్లి పిలవగా తమ్ముడినుండి సమాధానం రాకపోవడం తో పైడి రాజు లోపలికి వెళ్లి చూడగా ఎల్లారావు ఫాన్ హుక్ కు చున్నీ తో ఉరి వేసుకొని వున్నాడు. వెంటనే స్థానిక ఎన్ ఆర్ ఐ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యులకు చూపించగా అప్పటికే ఎల్లారావు చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు. అయితే ఇంట్లో ఎటువంటి సమస్యలు లేవని ఉద్యోగం లేదని అప్పుడప్పుడు తాను మందలించేదాన్ని అని దానికి మనస్తాపం చెంది మృతి చెంది ఉంటాడని భావిస్తున్నామని మృతుని తల్లి మసేనమ్మ పోలీస్ లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. భీమిలి ఎస్ఐ హరీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి సముచిత స్థానం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ నిర్మలంగా ఉందని పార్వతీపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పొలిటికల్ మేనేజర్ వంగల దాలి నాయుడు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీజీ 3.0 బడ్జెట్ నిరుపేదలు, రైతులు, పారిశ్రామిక రంగం, మహిళాభ్యున్నతికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో అంధ్ర రాష్ట్రానికి సముచిత స్థానం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల కృషి ఫలించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన చట్టంలో ఉన్న హామీల అమలు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు తదితర వరాలు ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీ పూర్తిగా తొలగింపు క్యాన్సర్ రోగులకు పూర్తి ఊరటం ఇస్తుందన్నారు. మొబైల్ పరికరాలపై, బంగారం, వెండి ధరలపై కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు వల్ల ధరలు తగ్గుముఖం పడతాయన్నారు. మెడికల్ ఉత్పత్తులపై రేట్లు తగ్గింపు సంతోషదాయకమన్నారు భూముల రిజిస్ట్రీ, రైతుల రిజిస్ట్రీ కార్యక్రమం ఆరు కోట్ల మంది రైతుల భూముల డిజిటలైజేషన్, వ్యవసాయ రంగానికి డిజిటల్ టెక్నాలజీ అనుసంధానం చేయటం, వ్యవసాయ రంగంలో స్టార్టప్స్ కు ప్రోత్సాహం, కూరగాయల ఉత్పత్తి కోసం భారీ స్థాయి క్లస్టర్ అభివృద్ధి అందుబాటులోకి తేవడం, నూనె గింజలు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సహాయం చేయటం, వ్యవసాయ పరిశోధన రంగానికి ప్రాధాన్యత ఇవ్వటం, వ్యవసాయ అనుబంధ రంగాలకు 1.5 లక్షల కోట్లు కేటాయించడం, నాబార్డ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దిగుమతులకు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ముద్ర రుణాలు రూ. 10 లక్షల నుండి రూ.20 లక్షలకు పెంపు నిరుద్యోగులకు జీవితాన్ని ఇస్తుందన్నారు. విశాఖ చెన్నై కారిడార్ లో కొప్పర్తికి నిధులు మంజూరు అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించడం ఆనందదాయకమన్నారు. సాధ్యమైనంత త్వరగా పోలవరాన్ని పూర్తిచేసేలా హామీ ఇవ్వడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. సామాన్యులకు వివిధ వస్తువుల ధరలను అందుబాటులోకి వచ్చేలా బడ్జెట్లో ప్రభావితం చేసే విధానాలను ప్రకటించడం నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రతిభకు తార్కాణం అన్నారు. 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం తగ్గించడం పారిశ్రామి అభివృద్ధికి ఊతం ఇవ్వడమే అవుతుందన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలపై పన్ను తగ్గింపు ద్వారా పర్యావరణానికి ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ బడ్జెట్ దేశ, రాష్ట్ర ప్రజలకు మేలు కలిగించేదిలా ఉందన్నారు.

# వర్షాకాలంలో జుట్టు రాలడాన్ని నివారించడానికి ఈ ఐదు న్యాచురల్ హెయిర్ ఆయిల్స్



వేసవి తర్వాత వర్షాకాలం ప్రారంభం అయింది మరియు ఈ సీజన్ జుట్టు రాలడానికి కారణం అవుతుంది. గాలిలో తేమ మరియు హుముడిటి కారణంగా, మూలాలు బలహీనంగా మారతాయి మరియు మన జుట్టు రాలిపోయే అవకాశాలు పెరుగుతాయి. పోషకాహారం మరియు జీవనశైలి మన జుట్టును ఎంత ప్రభావితం చేస్తుందో, వాతావరణం కూడా సమాన పాత్ర పోషిస్తుంది. మీరు జుట్టు రాలడం సమస్యతో పోరాడుతున్నట్లయితే, రుతుపవనాలు మీకు మరింత దారుణంగా మారవచ్చు. కాబట్టి మీరు మీ జుట్టు గురించి చాలా ఆందోళన చెందుతుంటే, జుట్టు మొదళ్లకు అవసరమైన పోషణను ఇవ్వండి.

జుట్టు మూలాలకు బలం మరియు పోషణను అందించడానికి నూనెను రాయడం అనేది అత్యంత ప్రసిద్ధి చెందిన ఔషధాలలో ఒకటి కాబట్టి, ఈ వర్షాకాలంలో బలమైన మెరిసే జుట్టును పొందడానికి ఈ నూనెలను మీ జుట్టుకు రాయడం ప్రయత్నించండి.

**1) ఎర్ర ఉల్లిపాయ నూనె**

ఎర్ర ఉల్లిపాయ నూనె దాని అద్భుతమైన ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది స్కాల్ప్ యొక్క pH స్థాయిని నిర్వహించడంలో సహాయపడుతుంది మరియు తద్వారా జుట్టుకు బలాన్ని అందిస్తుంది. వర్షాకాలంలో ప్రజల అత్యంత సాధారణ సమస్య అయిన చుండ్రు మరియు చిట్లిన జుట్టుతో వ్యవహరించడంలో కూడా ఇది సహాయపడుతుంది.

**2) భృంగరాజ్ ఆయిల్**

జుట్టు రాలడం సమస్యకు ఆయుర్వేదంలో కొన్ని అద్భుతమైన నివారణలు ఉన్నాయి. బృంగరాజ్ నూనె యొక్క మంచితనం జుట్టు పల్చబడటం మరియు బట్టతల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. బృంగరాజ్ జుట్టు కుదుళ్లను పోషించడంలో సహాయపడుతుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను కూడా పెంచుతుంది.

**3) కొబ్బరి నూనె**

కొబ్బరి నూనె జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు మరియు ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి తలకు లోతైన పోషణను అందించడంలో సహాయపడతాయి. ఇది తలకు చేరితే, జుట్టును బలపరుస్తుంది, అంతే కాదు, జుట్టు పొడిబారడాన్ని ఎదుర్కోవడంలో కొబ్బరి నూనె కూడా చాలా మంచిదని రుజువు చేస్తుంది.

**4) లావెండర్ ఆయిల్**

లావెండర్ ఆయిల్ వర్షాకాలంలో ఉత్తమమైన నూనెలలో ఒకటి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు స్కాల్ప్ డ్రై మరియు దుర దను నివారిస్తుంది. గరిష్ట ప్రయోజనాల కోసం లావెండర్ నూనెను ఇతర ముఖ్యమైన నూనెలతో కూడా కలపవచ్చు.

**5) మస్టర్డ్ ఆయిల్**

సీజన్ ఏదైనప్పటికీ, ఆవాల నూనె మసాజ్ మీ మనస్సును రిలాక్స్ చేస్తుంది మరియు ఒత్తిడి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది రక్త ప్రసరణను పెంచుతుంది, ఇది మూలాలకు పోషణను ప్రవహిస్తుంది. ఇది కాకుండా, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాల కారణంగా ఆవాల నూనె రుతుపవనాలకు కూడా సరైనది.

# వెల్లుల్లిని పాదాలకు మసాజ్ చేస్తే ఈ సమస్యలన్నీ దూరం



వెల్లుల్లి చాలా గొప్ప గుణాలున్నాయి. వీటిని నేరుగా తీసుకోవడమే కాదు, దీనిలోని గొప్ప గుణాల కారణంగా చర్మానికి అప్లై చేసినా చాలా లాభాలున్నాయి. ఈ నేపథ్యంలోనే వెల్లుల్లిని పాదాలకు అప్లై చేయడం అనేది ఎన్నో రోజులుగా పాటిస్తున్న ఓ గొప్ప హెల్త్ టిప్. దీనిని ఫాలో అయితే చాలా సమస్యలు దూరమవుతాయి.

**స్ట్రెస్ దూరం..** వెల్లుల్లిని కాళ్ళకి మసాజ్ చేస్తే చాలా వరకూ రిలాక్స్ అవుతారు. దీని వల్ల మజిల్స్ రిలాక్స్ అయి స్ట్రెస్ దూరమవుతుంది. అంతేకాకుండా వర్షాకాలంలో ఉండే చలిని కూడా ఈ వెల్లుల్లి దూరం చేస్తుంది. అంతేనా, ఇది చర్మం ద్వారా రక్తంలోకి చొచ్చుకుపోయి క్యాన్సర్ వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.

**బ్లడ్ సర్క్యులేషన్..** వెల్లుల్లిని కాళ్ళకి మసాజ్ చేస్తే మరో ముఖ్య లాభం కూడా ఉంది. ఇది మొత్తం ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా శరీరానికి బ్లడ్ సర్క్యులేషన్‌ని పెంచుతుంది. దీని వల్ల ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉంటారు.

**ఇమ్యూనిటీ..** వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్ ప్రాపర్టీస్ ఉన్నాయి. ఇవి బ్యాక్టీరియాతో ఫైట్ చేసి వైరస్, ఫంగల్ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి. అంతేనా, ఇందులోని గొప్ప గుణాలు ఇమ్యూన్ సిస్టమ్‌ని బలంగా చేసి వర్షాకాలంలో వచ్చే జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యల్ని దూరం చేస్తాయి.

**ఫంగల్ ఇన్ఫెక్షన్స్..** వర్షాకాలంలో పాదాలకు చాలా రకాల ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వస్తాయి. వీటికి చెక్ పెట్టేందుకు వెల్లుల్లి చాలా బాగా పనిచేస్తుంది. వెల్లుల్లిని కొద్దిగా క్రష్ చేసి ఆ ముక్కల్ని రుద్దితే బ్యాక్టీరియా దూరమై ఇన్ఫెక్షన్ తగ్గడమే కాకుండా వాపు, నొప్పులు తగ్గుతాయి.

**నొప్పులు తగ్గించడం..** వెల్లుల్లి రెబ్బలతో అరికాళ్ళని మసాజ్ చేస్తే చాలా లాభాలున్నాయి. వెల్లుల్లిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసినప్పుడు అల్లిసిన్ అనే మూలకం విడుదలవుతుంది. ఇది కండరాలను రిలాక్స్ చేస్తుంది. ఏవైనా గాయాలైనప్పుడు ఇలా చేస్తే గాయం తాలుకూ నొప్పి తగ్గుతుంది. వెల్లుల్లిని కీళ్ళు, కండరాలపై మసాజ్ చేస్తే నొప్పులు తగ్గుతాయి. ఎక్కువసేపు నిలబడేవారు, నడిచేవారికి ఇలా చేయడం వల్ల చాలా రిలాక్స్‌డ్‌గా ఉంటుంది.

# మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్రొస్తుందా..

కొంతమంది భోజనం తర్వాత పడుకుంటారు. దీని వల్ల శరీరానికి అంత మంచిది కాదు. దీని వల్ల చాలా సమస్యలొస్తాయి. ఇదిలానే కంటిన్యూ అయితే శారీరక సమస్యలొస్తాయి. అసలు ఎందుకు భోజనం చేశాక ఎందుకు నిద్రపోకూడదో తెలుసుకోండి.

**తిన్న తర్వాత నిద్ర..**

తిన్న తర్వాత నిద్ర రావడం చాలా మందికి జరుగుతుంది. దీనికి కారణం తిన్న తర్వాత బాడీ హార్మోన్స్‌ని రిలీజ్ చేస్తుంది. ఇది మిమ్మల్ని ప్రశాంతంగా ఉంచుతుంది. ఆహారం జీర్ణం అవుతుంది కాబట్టి, ఎక్కువ రక్త సరఫరా ప్రేగులకి పంపుతుంది. దీంతో బ్రెయిన్ పనిచేయడం కొద్దిగా తగ్గుతుంది. ఇందలోనే హై ప్రోటీ, హై కార్బ్ భోజనం మీకు మరింత మగతగా అనిపించేలా చేస్తుంది. కానీ, భోజనం తర్వాత మీకు అలసటగా అనిపిస్తే అది సాధారణమా లేదా.. షుగర్, జీర్ణ సమస్యలకి సంబంధించిన లక్షణమా అని తెలుసుకోవడానికి మీ డాక్టర్‌ని కలవండి.

**గుండెల్లో మంట..**

తిన్న తర్వాత వెంటనే పడుకోవడం కడుపు బరువుగా అనిపిస్తుంది. దీంతో పాటు జీర్ణక్రియ సమస్యలొస్తాయి. కడుపులో ఆమ్లం అన్నవాహిక ద్వారా పైకి వస్తుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్‌కి కారణమవుతుంది. దీనిలో సాధారణ లక్షణం గుండెల్లో మంట. ఛాతీలో వెనుక నొప్పితో ఇబ్బంది అవుతుంది. దీంతో నిద్ర సమస్యలొస్తాయి.

**బరువు పెరగడం..**

రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేయడం, కేలరీలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తిని పడుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. భోజనం తర్వాత వెంటనే పడుకోవద్దు. దీని వల్ల బరువు పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. దీనికి సంబంధించిన కారణాలపై పరిశోధనలు జరుగుతున్నాయి.



**రాత్రిపూట మేల్కోవడం..**

తిన్న తర్వాత పడుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలొచ్చి రాత్రుళ్ళు పడుకోరు. దీంతో నిద్రలేమి సమస్యలు వస్తాయి. ఎక్కువగా తిని త్వరగా పడుకునే వారికి మంచి నిద్ర పట్టదని పరిశోధనల్లో తేలింది. దీనికి కారణం బ్రెయిన్ మిమ్మల్ని మెలకువగా ఉంచడానికి శక్తి కోసం ఉపయోగించే ఇన్సులిన్ అనే హార్మోన్‌ని విడుదలను ప్రేరేపిస్తుంది. ఇది సర్కాడియన్ రిథమ్‌ని మారుస్తుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ స్లీప్ మెడిసిన్‌లో పబ్లిష్ అయిన అధ్యయనం ప్రకారం లేటుగా తినడం, నిద్రపోవడం మధ్య బలమైన సంబంధం ఉంటుంది.

**సమస్యలు రాకుండా..**

నెగెటివ్ ఎఫెక్ట్స్‌ని దూరం చేయడానికి తిన్న తర్వాత సమయం తీసుకుని పడుకోండి. అది కూడా ఓ గంట మాత్రమే నిద్ర ఉండేలా చూసుకోండి. హెవీ ఫుడ్ అయితే ఎక్కువ సమయం అయ్యాక పడుకోండి. దీంతో జీర్ణ సమస్యలు రావు.

**పడుకునే ముందు ఏం తినాలి..**

ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, పీచుతో కూడిన బ్యాలెన్స్ ఫుడ్ తీసుకోవాలి. దీని వల్ల రక్త స్థాయిలు బ్యాలెన్స్ అయి మంచి నిద్రని ప్రోత్సహిస్తాయి. ఏం తినాలంటే..

లో ఫ్యాట్ ఫుడ్స్, పాలు, ఫైబర్ ఎక్కువగా ఉండే హెూల్ గ్రెయిన్స్, పెరుగు, బాదం, పప్పులు, పుల్లని చెర్రీ, వేరుశెనగ, సాల్మన్ చేప, టోఫు, చెర్రీ, నట్స్.

అదే విధంగా, ఎంత తింటాం, ఎలా తింటున్నాం.. మనం భోజనం తర్వాత చేసే పనులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

## పరగడుపున తేనె కలిపిన నిమ్మరసం తాగితే?



పరగడుపున ఒక నిమ్మకాయ రసం గ్లాసుడు నీళ్లలో కలుపుకుని కొంచెం తేనె వేసుకుని తాగడం వల్ల అధిక బరువు తగ్గుతారు. రోజంతా ఉత్సాహంగా చలాకీగా ఉంటుంది. నిమ్మకాయ వల్ల నోటి అరుచి, పైత్యం తగ్గుతాయి. ప్రతిరోజు నిమ్మరసం తాగడం వల్ల శరీరంలో ఉన్న అధిక వేడి తగ్గుతుంది.

**మధుమేహ వ్యాధిగ్రస్తులు నిమ్మకాయ తినడం వల్ల కలిగే లాభాలు ఏమిటో తెలుసుకుందాం.**

నిమ్మకాయ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి వుంటుంది. భోజనానికి ముందు గ్లాసు నిమ్మరసం తాగటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని 45 నిమిషాల్లో తగ్గించ వచ్చు. అన్నం, బంగాళ దుంపలపై నిమ్మరసం పిండుకుని తింటే చాలా రుచిగా వుంటుంది. గ్రీన్ టీ, బ్లాక్ టీ, మొదలైన వాటికి నిమ్మరసం కలిపి తాగవచ్చు. నిమ్మరసం పొటాషియానికి మూలం. రక్తపోటును తగ్గించడంలో సహాయపడే ఖనిజం చక్కెర నియంత్రణ కోసం ప్రతిరోజూ నిమ్మకాయ నీటిని తీసుకోవాలని సిఫార్సు చేయబడింది.

# గుడిలో ప్రసాదం స్టైల్లో కట్టె పొంగలి..



కట్టె పొంగలిని ఇష్టపడనివారు ఉండరు. గుడిలో ప్రసాదంగా ఇచ్చినప్పుడు ఎంత తిన్నా ఇంకా తినాలనిపిస్తూనే ఉంటుంది. ఆంధ్రా ప్రాంతంలో ఈ కట్టెపొంగలిని ఇంకా బాగా చేస్తారు. సంక్రాంతి సమయంలో ఈ వంటకాన్ని మనం ఎక్కువగా చేసుకుంటాం. కట్టెపొంగలి గురించి పురాణాల్లో కూడా ప్రస్తావన ఉంది. అందుకే మనం ఈ వంటకాన్ని దేవుడికి నైవేద్యంగా కూడా పెడతాం. ఈ కట్టె పొంగలిని టేస్టీగాఎలా చేసుకోవచ్చో తెలుసుకుందాం.

**కట్టె పొంగలి తయారు చేయడానికి కావాల్సిన వంట పదార్థాలు**

ఒక కప్పు లావు బియ్యం, అరకప్పు పెసరపప్పు, ఉప్పు, 2 టీస్పూన్ల నెయ్యి, 2 టేబల్ స్పూన్ల నెయ్యి, 1 టేబుల్ స్పూన్ సన్నగా తరిగిన అల్లం, కట్ చేసిన 3 పచ్చిమిరపకాయలు, 2 టీస్పూన్ల జీడిపప్పు, 1 టీస్పూన్ జీలకర్ర, 2 ఎండి మిర్చిలు, కొన్ని కరివేపాకులు, ఒక టేబుల్ స్పూన్ మిరియాలు, పావు టీస్పూన్ పసుపు.

**కట్టె పొంగలి తయారు చేసే విధానం**

ముందుగా బౌల్‌లోకి ఒక కప్పు లావు బియ్యాన్ని తీసుకోవాలి. లావు బియ్యంతోనే కట్టె పొంగలి చాలా బాగా అవుతుంది. దీంతో చేస్తేనే టేస్ట్ కూడా బాగా వస్తుంది. ఈ బియ్యం బాగా కడిగిన తరువాత అరగంట వరకు నానబెట్టాలి.

కుక్కర్‌లోకి అరకప్పు పెసరపప్పు వేసుకొని మీడియం ఫ్లేమ్‌లో బాగా ఫ్రై చేసుకోవాలి. ఈ ఫ్రై చేసిన పప్పును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు కుక్కర్‌లో 6 కప్పుల నీళ్లను పోసుకోవాలి. ఇందులోనే నానబెట్టిన బియ్యం, పెసరపప్పును వేసుకోవాలి. రుచికి సరిపడ ఉప్పును యాడ్ చేసుకోవాలి. 2 టీస్పూన్ల నెయ్యిని లేదంటే నూనెను పోసుకొని కుక్కర్ మూత పెట్టేయాలి.

3 నుంచి 4 విజిల్స్ వచ్చే వరకు కుక్కర్‌ను స్టవ్ మీదపెట్టి తరువాత చూస్తే బియ్యం, పప్పు మెత్తగా ఉడకడం మనం చూడొచ్చు. ప్యాన్‌లో 2 టేబల్ స్పూన్ల నెయ్యిని వేసుకోవాలి. 1 టేబుల్ స్పూన్ సన్నగా తరిగిన అల్లం, కట్ చేసిన 3 పచ్చిమిరపకాయలను వేసుకోవాలి. 2 టీస్పూన్ల జీడిపప్పులను కూడా వేసుకొని ఫ్రై చేసుకోవాలి. 1 టీస్పూన్ జీలకర్ర, 2 ఎండి మిర్చిలను, కొన్ని కరివేపాకులను వేసుకొని ఫ్రై చేసుకోవాలి.

ఒక టేబుల్ స్పూన్ మిరియాలను, పావు టీస్పూన్ పసుపును కూడా వేసుకొని ఫ్రై చేసుకోవాలి. పోప్ అంతా బాగా ఫ్రై అయిన తరువాత పొంగలిలో వేసి బాగా మిక్స్ చేయాలి. ఇక దీంతో టేస్టీ కట్టె పొంగలి రెడీ అయినట్టే. ఈ కట్టె పొంగలిని దేవుడికి నైవేద్యంగా చేసుకోవచ్చు. బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్ డిన్నర్.. ఇలా ఎప్పుడైనా ఈ కట్టెపొంగలిని తినవచ్చు.

# జ్ఞాపకశక్తి పెరగాలంటే ధనియాలతో వాటిని కలిపి తీసుకుంటే...



జ్ఞాపక శక్తి పెరగాలంటే ధనియాలు, సోంపు, యాలుకలు, సీమ బాదంపప్పులు, పటికబెల్లం చూర్ణాలను ఒక్కొక్కటి 30 గ్రాముల చొప్పున కలిపి ఉంచుకుని, రోజూ పడుకునేటప్పుడు 100 మి.లీ గోరువెచ్చని పాలలో 2 నుంచి 3 గ్రాముల పొడిని కలిపి సేవిస్తుంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ధారణ, స్మరణశక్తి పెరుగుతాయి. మానసిక ప్రశాంతత కలుగుతుంది. సీమ బాదం పప్పులను 1 నుంచి 2 గంటలు వేడి నీటిలో నాననిచ్చి, పొట్టు తీసి పప్పును ఎండించి చూర్ణం చేసి వాడుకోవాలి.

**తల తిరగడం**

ఉదయం ఒక మట్టిపిడతలో 200 మిల్లీ లీటర్ల నీళ్లు ఒక టీ స్పూను చొప్పున ధనియాలు, ఉసిరక పెచ్చులు వేసి రాత్రి వరకూ నానించి వడగట్టి ఆ నీళ్లను తాగాలి. అలాగే రాత్రి కూడా ఇదేవిధంగా నానబెట్టి, ఉదయం పూట వడగట్టి సేవిస్తూ వుంటే ఆ సమస్య తగ్గుతుంది.

# కాఫీ ఏ టైమ్‌లో తాగితే మంచిదంటే..

మీరు ఉదయం కాఫీ లేదా టీ తాగకుండా మీ రోజును ప్రారంభించలేని వ్యక్తి అయితే, ఇక్కడ మీరు ఆలోచించాల్సిన విషయం ఒకటి ఉంది. ఉదయం బ్లాక్ కాఫీ లేదా టీ మోతాదు మీకు అంత మంచిది కాదు. బాత్ యూనివర్సిటీ చేసిన ఒక కొత్త అధ్యయనం ప్రకారం, మీరు రోజు మొదట తీసుకునే ఆహారం బ్లాక్ కాఫీని తాగడం వల్ల జీవక్రియ, రక్తంలో చక్కెర స్థాయిలు దెబ్బతింటాయని, ముఖ్యంగా రాత్రి నిద్రకు అంతరాయం కలిగించకుండా ఉండటంకోసం, మెరుగైన జీవక్రియ కోసం రోజు పొద్దున్నే అల్పాహారం తర్వాత ఉదయం కాఫీని తాగాలని అధ్యయనం చెబుతుంది. ఈ రీసెర్చ్ రిజల్ట్ బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్లో ప్రచురించబడ్డాయి. రోజుకు ఒక కప్పుకు పైగా కాఫీ తీసుకోవడం పెంచిన వ్యక్తులకు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 11 శాతం తక్కువగా ఉందని కొన్ని పరిశోధనల్లో తేలింది. అయినప్పటికీ, రోజుకు ఒక కప్పు కాఫీ తీసుకోవడం తగ్గించిన వ్యక్తులకు డయాబెటిస్ వచ్చే అవకాశం 17 శాతం ఉందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి . అయితే టీ తాగేవారిలో ఎటువంటి తేడా ఉండదు. డయాబెటిస్ పెరగడంపై కాఫీ ఎందుకు ప్రభావం చూపుతుందో స్పష్టంగా లేదు. కెఫిన్ అని ఆలోచిస్తున్నారా? ఆ మంచి ప్రయోజనాలకు ఇది కారణం కాకపోవచ్చు. వాస్తవానికి, గ్లూకోజ్ మరియు ఇన్సులిన్ స్థాయిలను పెంచడానికి కెఫిన్ తక్కువ టైమ్‌లో పెంచుతుంది.

యూనివర్సిటీ ఆఫ్ బాత్ (యుకె) లోని సెంటర్ ఫర్ న్యూట్రిషన్, ఎక్సర్సైజ్ అండ్ మెటబాలిజం పరిశోధకులు పలు రకాల జీవక్రియ మీద, తగ్గిన నిద్ర మీద, ఉదయం కాఫీ ఎంత ప్రభావం చూపుతుందో ఒక అధ్యయనం చేసారు.



నిద్ర లేవగానే ఉదయం కాఫీ తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి మార్పును అధ్యయనంలో కనిపెట్టారు. తిరోగమనం కోసం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధి మరియు మరిన్నింటిని నివారించడానికి మన రక్తంలో గ్లూకోజ్ (చక్కెర) స్థాయిలను తనిఖీ చేయడం చాలా ముఖ్యం. ఈ అధ్యయనం ఆరోగ్యంగా ఉన్న 29 మంది పురుషులు మరియు మహిళలపై చేసారు. వీరిపై ఒకరితరువాత ఒకరిపై ర్యాండమ్ గా రాత్రిపూట మూడు వేరు వేరు దశల్లో ప్రయోగాలు చేసారు. వీరి బ్లడ్ శాంపిల్స్ ను పరిశోధకులు పరిశీలించారు. బాత్ విశ్వవిద్యాలయం యొక్క వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం,

**ఈ మూడు దశలు:** మొదటి దశలో, పాల్గొనేవారు రాత్రికి మామూలుగా నిద్రపోయి, ఉదయం నిద్రలేచి వాకింగ్ చేసేటప్పుడు షుగర్ డ్రింక్ తాగమని చెప్పారు.

రెండవ దశలోని జనాలను రాత్రి అంతరాయం కలిగిన నిద్రను కలిగి మరియు ఉదయాన్నే నిద్ర లేవగానే షుగర్ డ్రింక్ తాగమన్నారు. ఈ సందర్భంలో, పరిశోధకులు ప్రతి గంటకు ఐదు నిమిషాలు మేల్కొన్నారు.

మూడవ దశలో పాల్గొనేవారు రెండవ దశ మాదిరిగానే అంతరాయం ఉన్న నిద్రను కలిగి, ఉదయం నిద్ర లేవగానే మొదట షుగర్ డ్రింక్ తాగడానికి 30 నిమిషాల ముందు వారికి బలమైన బ్లాక్ కాఫీ ఇచ్చారు.

ఒక సాధారణ రాత్రి నిద్రతో పోల్చినప్పుడు, ఒక రాత్రి అంతరాయం కలిగిన నిద్ర అల్పాహారం తీసుకున్న వారి రక్తంలో గ్లూకోజ్ ప్రతిస్పందనలపై ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని చూపలేదని కనుగొనబడింది. అయితే, బలమైన బ్లాక్ కాఫీ వినియోగం రక్తంలో గ్లూకోజ్ ప్రతిస్పందనను 50 శాతం పెంచింది.

ఒక్కమాటలో చెప్పాలంటే, మన శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ కంట్రోల్ అవ్వాలంటే రోజు ఉదయాన్నే కాఫీ తాగకుండా, ఏదైనా అల్పాహారం తిన్న తరువాత కాఫీ తాగడం మంచిది. ఇది తెలుసుకోవడం మనందరికీ ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుంది "అని బాత్ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ న్యూట్రిషన్, వ్యాయామం మరియు జీవక్రియ యొక్క కో-డైరెక్టర్ ప్రొఫెసర్ జేమ్స్ బెట్స్ చెప్పారు. ముఖ్య పరిశోధకుడు, బాత్ విశ్వవిద్యాలయ ఆరోగ్య శాఖకు చెందిన హ్యారీ స్మిత్ ఇలా అన్నారు. "ఎవరైనా ఉదయాన్నే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పెంచే సామర్థ్యం కలిగిన కెఫిన్ కాఫీ యొక్క ఉత్తేజపరిచే ప్రయోజనాలను బాలన్స్ చేయడానికి ప్రయత్నించాలి. అల్పాహారం తిన్నతరువాత కాఫీ తాగడం మంచిది.

# శ్రీశ్రీశ్రీ భూలోక మాత అమ్మవారి తల్లి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలి

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ భూలోక మాత అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. మేయర్ దంపతులు కొత్త వెంకోజీపాలెం వద్ద కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ భూలోక మాత అమ్మవారి పండుగ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పసుపు కుంకాలతో ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని నగరాభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. భూలోక మాత అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశామని అలాగే పసుపు కుంకుమలతో ఎంతో మహోత్సవంగా ఈ పండుగ జరిగిందని మేయర్ దంపతులు పేర్కొన్నారు.

అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు మేయర్ దంపతులు స్వీకరించారు.

ఈ అమ్మవారి పండుగ మహోత్సవంలో గ్రామ సేవ సంఘం అధ్యక్షులు పీలా కనక రాజు, మాజీ అధ్యక్షులు కాల బాబురావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సేవా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

మెటీరియల్స్ సరఫరా

(1) టెండరు నెం. 30246788, తేదీ. 16.07.2024 పని పేరు: 25 KV సింగిల్ పోల్ వ్యాక్యూం సర్క్యూట్ బ్రేకర్ కెపాసిటీ 2000 AMPS RDSO స్పెసిఫికేషన్ నెం. TI-SPC-PSI-LVCBIN-0121 లేదా ప్రకారం. తయారీ: కోర్ అప్రూవ్డ్ సోర్సెస్, వారంటీ కాలం: డెలివరీ తేదీ తర్వాత 30 నెలలు తనిఖీ చేయు వారు: TPI ఏజెన్సీ, పరిమాణం: 06 నెంబర్లు.

(2) టెండరు నెం. 30246759, తేదీ. 17.07.2024 పని పేరు: లెడ్ యాసిడ్ తక్కువ మెయింటెనెన్స్ స్టేషనరీ సెల్స్ కెపాసిటీ 2V-300 AH రేటు ఆఫ్ డిశ్చార్జ్ 10 గంటలు 27 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద, ట్యూబులర్ పాజిటివ్‌తో పోర్ట్ రబ్బరు కంటైనర్ వందు అసెంబుల్డ్ మరియు పెస్టెడ్ నెగటివ్ ప్లేట్ RDSO స్పెసిఫికేషన్ నెం. IRS:S-88/2004తో ధ్రువీకరించబడి, సెల్స్‌ను మైక్రోపోరస్ వెంట్ ప్లగ్ కమ్ సేఫ్టీ ప్లోట్స్, ఇంటర్ సెల్ కనెక్టర్స్, నట్స్, బోల్టులు, వాషర్లు తోటి సప్లయి చేయాలి. సెల్స్‌ను డ్రై మరియు అన్ చార్జ్డ్ కండిషన్‌లో సప్లయి చేయాలి. తయారీ/బ్రాండు: భారత్ లేదా ఆటుకుంటిది. తనిఖీ చేయువారు: TPI ఏజెన్సీ, పరిమాణం: 1595 నెంబర్లు.

(3) టెండరు నెం. 30246809, తేదీ. 17.07.2024 పని పేరు: కర్వ్ చెక్ రైల్ (RT-8985) కొరకు వైడ్ బేస్ కర్వ్ స్లీపర్లు (RT-8979-8982) కొరకు CI బ్రాకెట్స్ సప్లయి. వారంటీ కాలం: సప్లయి తేదీ తర్వాత 30 నెలలు. తనిఖీ చేయువారు: TPI ఏజెన్సీ, పరిమాణం: 12300 నెంబర్లు.

సూచన: మెటీరియల్ 90 దినములలోగా (టె.నెం. 1 కొరకు) మరియు 60 దినములలోగా (టె.నెం. 2 & 3 కొరకు) సప్లయి చేయాలి.

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 16.08.2024న 1500 గంటలు (అన్ని టెండర్లకు).

పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు

PR-333/P/24-25

# వైభవ్ బుజ్జి కి జార్జ్ క్లబ్ జిమ్ సభ్యుల సత్కారం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్నాథ స్వామి రథయాత్ర, నవరాత్రి ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ గా దాడి బుజ్జి( వైభవ్) అత్యంత వైభవంగా నిర్వహించిన సందర్భంగా జార్జ్ క్లబ్ జిమ్ కోచ్ ఏమ్ యెన్ ఎస్ అప్పారావు అధ్వర్యంలో మంగళవారం జార్జి క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ డి డి నాయుడు, , బి దొరమనాయుడు,దాడి ఈశ్వరరావు, కే.వాసు, పొలారపు త్రినాధరావు తదితరులు మాట్లాడుతూ బుజ్జి చైర్మన్ గా జగన్నాథ రథోత్సవ ప్రారంభం నుండి ఇంద్రజ్యుమ్న హాల్లో స్వామివారు ఉన్న తొమ్మిది రోజులు అత్యంత వైభవోపేతంగా పూజా కార్యక్రమాలు, సంస్కృతిక కార్యక్రమాలు గతంలో ఎన్నడూ జరగనీ విధంగా జరిపించి తిరుగు రథయాత్రను సైతం ఘనంగా జరిపిన వ్యక్తి దాడి బుజ్జి అని బుజ్జి మరెన్నో ఉన్నత పదవులను అలంకరించి ఆ పదవులకు వన్నె తేవాలని కోరుకుంటున్నామని అన్నారు. బుజ్జి మాట్లాడుతూ తనను సత్కరించిన జిమ్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు స్వామి వారికి సేవ చేసే అవకాశం కల్పించిన శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్,లకు ఈ సందర్భంగా మరోసారి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అన్నారు. స్వామివారి రథోత్సవం విజయవంతం కావడానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందించిన ఆలయ కమిటీ కి, శ్రేయోభిలాషులకు, కూటమి నాయకు లకు నా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఆడారి దేవకి, యల్లపు వెంకట రమణాజీ ,కాండ్రేగుల భాస్కర్, ర్యాలీ సంతోష్ రాము, క్లబ్ మేనేజర్ సీతారాం, ఎన్ ప్రసాద్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనుల్లో గిరి రైతులు జాగ్రత్తలు తీసుకోండి

## మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): అల్ప పీడనం కారణంగా జిల్లాలో అధిక వర్షాలు కురుస్తుండడంతో గిరి రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. సోమవారం నాడు పంచాయతీ పరిధిలోని కందులగాది, మల్లవరం, చిన్నగడ్డ గ్రామాల్లో పర్యటించి ఆయా రైతుల వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ పొలం పనుల్లో జాగ్రత్తలు పాటించాలని, ఎవరి పొలం వద్దనైనా విద్యుత్ స్తంభాలు లేదా వైర్లు ఉన్నట్లయితే అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు పూర్తిగా తడవటం వల్ల దానిలో విద్యుత్ ప్రవహించే అవకాశం ఉందని, చెట్లు ఉన్నచోట విద్యుత్ వైర్లు వెళ్ళినట్లయితే ఆ చెట్టు పరిసరాలలో విద్యుత్ ప్రవహించే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో జాగ్రత్తలు వహించాలని అన్నారు. అనంతరం చిన్నగడ్డ గ్రామంలో నేషనల్ హైవే 516ఇ రోడ్ విస్తరణలో భాగంగా ఆ గ్రామంలో నిర్మిస్తున్న వంతెన కారణంగా వంతెన కింద ఉన్న



మునిగిపోయిన పంట పొలాలను ఆమె పరిశీలించారు. స్థానిక రైతులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ క్రమంలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద మట్టి పెద్ద ఎత్తున నిల్వ ఉండిపోవడంతో మర్రి రాము అనే రైతుకు సంబంధించిన పంట పొలాలు పూర్తిగా నీట మునిగిందని దానివల్ల పంట మొత్తం పాడైపోయిందని సదరు రైతు ఆమె ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన ఆమె తక్షణమే నేషనల్ హైవే సంబంధిత గుత్తేదారుని ఫోన్లో సంప్రదించి సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించడంతో గుత్తెదారు సానుకూలంగా స్పందించి వంతెన నిర్మాణం కోసం తీసిన అడ్డుగా ఉన్న మట్టిని తొలగిస్తామని ఆమెకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయా గ్రామ ప్రజలతో ఆమె మాట్లాడుతూ ఎడతెరపలేని వర్షాలకు నీరు నిలువ అయ్యే అవకాశం ఉందని, దాంతో దోమలు వృద్ధి చెందుతాయని, దీనివల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని కాబట్టి ఇంటి పరిసరాలలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని, ప్రజలందరూ కాచి వడగట్టిన వేడి నీటిని తాగాలని, నిద్రించే సమయంలో దోమతెరలను వినియోగించుకోవాలని, నిలువ ఉండిన మాంసాహారాలను తీసుకోరాదని, ఎప్పటికప్పుడు వండుకుని వేడిగా ఉన్న పదార్థాలనే భుజించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్రకళ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 6అర్జీలు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 6 అర్జీలు అందాయి. జోన్ పరిధిలో సమస్యలను పరిష్కరించాలంటూ ప్రజలనుండి వచ్చిన దరఖాస్తుల్లో పట్టణ ప్రణాళిక విభాగం కు 2,ఇంజనీరింగ్ విభాగనికి 4 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి సమస్యలను పరిష్కరించునున్నామని ఆమె స్పష్టం చేసారు.

# పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న భరత్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త మలసాలభరత్ కుమార్ జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని కొండ కొప్పాక గ్రామ దేవత శ్రీ పైడితల్లమ్మ అమ్మవారిని మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయిన మురళీమోహన్,నకల రమణ,సురారపు గిరి కుమార్,కరణం మలసాల కుమార్ రాజా,సురేష్ గొల్లవిల్లి నరసింహారావు, చేబోలు సత్య,పస్నీర్ మహేష్,ఈగల మహేష్, వైసిపి నాయకులు బొడ్డేడ శివ,కే యం నాయుడు, అళ్ల నాగేశ్వరరావు,గైపురి రాజు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా నష్టపోయిన వారికి ప్రభుత్వం పరిహారం చెల్లించాలి

## సిపిఎం డిమాండ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దొడ్డి రాము నాయుడు భవన్ లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం హాజరయ్యారు. సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని విడుదల చేసింది.గత నాలుగు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా పంట నష్టపోయిన రైతులకు, ఇళ్లులు కోల్పోయిన ప్రజలకు, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పరిహారం అందించి వారిని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.ఏప్రిల్ 14 నుండి సముద్రంలో చేపల వేట నిషేదం అమల్లోకి వచ్చినప్పటికీ ఇంత వరకు వేటలేని మత్స్యకారులకు పరిహారం చెల్లించకపోవవడం అన్యాయం. ఇప్పుడు వర్షాలు కారణంగా మత్స్యకారులకు వేటలేక ఇటు జీవనోపాధి లేక రోజువారి అవసరాలు తీర్చుకొనే ఆదాయం లేక నానఅవస్థలు పడుతున్నారు. గతేడాది 10వేలు బృతి ఇచ్చారు. ఆ పదివేలు ఎటు సరిపోవడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేట నిషేదం విధించి నేటికి రెండు నెలలు గడుస్తున్నప్పటికి బృతి ఇవ్వకపోడం సరైనదికాదు. ప్రభుత్వం తక్షణమే మత్స్యకారులకు జీవనబృతిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. సాంకేతిక అంశాలను ప్రక్కన పెట్టి వేటపై ఆధారపడి బతుకుతున్న మత్స్యకార కుటుంబాలన్నింటికి పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం ప్రభుత్వాన్ని కోరుతుంది.జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రధానంగా నాన్‌షెడ్యూల్డ్ మండలాల్కెన గొలుగొండ, నాతవరం, రోలుగుంట, రావికమతం, వి.మాడుగుల మండలాల్లో ఏజెన్సీని అనుకొని వున్న గ్రామాల్లో విషజ్వరాలు ఎక్కువగా వున్నాయి. గ్రామీణ ప్రాంతంలో కూడా జ్వర పీడితులు పెరుగుతున్నారు. ఇప్పుడు వర్షాలు పడుతుండడంతో ఈ సమస్య మరింత తీవ్రత పెరుగుతుంది. గ్రామాల్లో పారిశుధ్యం సమస్యలు వెంటాడుతున్నాయి. దీనివల్ల దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. పంచాయితీల్లో నిధులు కొరత మూలంగా బ్లీచింగ్ పౌడర్, దోమల స్ప్రే పాగింగ్ కూడా చేయడం లేదు. పంచాయితీలకు అవసరమైన పారిశుద్య కార్మికులు కూడా వుండడంలేదు. దీనివల్ల కాలువల్లో పేరుకుపోయిన పూడికలు తీయకపోవడంతో కాలువలన్నీ దుర్గంధభరితంగా వుంటున్నాయి. జ్వరాలు ప్రబలుతున్న గ్రామాలను గుర్తించి ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్‌లో మలేరియా పరీక్ష కిట్లు, అవసరమైన మందులు అందుబాటులో వుండేలా చూడాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, వి.వి.శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్, ఆర్.రాము, గనిశెట్టి సత్యన్నారాయణ, జి.దేముడునాయుడు, అడిగర్ల రాజు, అల్లు రాజులు పాల్గొన్నారు.

# కల్వర్ట్ పునరుద్ధరణకు చర్యలు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం టి నగరపాలెం పంచాయితీ లో శిదిలమైన కల్వర్ట్ ల పునరుద్ధరణ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఈ మేరకు పంచాయితీ సభ్యులు పూసర్ల రామారావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొంటూ ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామం లో రోడ్లు గోతుల మయం అయి రోడ్ పూర్తిగా పాడయి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే రెండు కల్వర్ట్ లు పూర్తిగా శిథిలమై ఎప్పుడు కూలిపోతాయో అని ప్రజలు ఆందోళన పడుతున్న దృష్ట్యా సమస్యలను అధికారులకు ఫిర్యాదు చేసిన దృష్ట్యా వారు సోమవారం వచ్చి పరిశీలించి చర్యలు చేపడతామని స్పష్టం చేసారని పూసర్ల రామారావు ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# వర్షంలోనూ పట్టువదలని సాహసం

## ఉక్కునగరం సెక్టర్-6లో భారీ కొండచిలువను పట్టుకున్న స్నేక్ సేవర్ కిరణ్



ఉక్కునగరం, (విశాఖ సమాచారమ్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్న తరుణంలో పాముల బెడద కూడా చాలా చోట్ల ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తోంది. విశాఖ ఉక్కు నగరం సెక్టర్-6,క్వార్టర్ నంబర్-106 Aలో డిజిఎం మిశ్రా కుటుంబం నివసిస్తోంది.సాయంత్రం ఇంటి పెరట్లో భారీ కొండచిలువన చూసిన కుటుంబ సభ్యులు భయంతో ఇంట్లో దాగున్నారు.వెంటనే స్నేక్ సేవర్ రొక్కం కిరణ్ కు సమాచారం అందించారు.అతను అక్కడికి చేరుకొని బోరున వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా పెరట్లోకి వెళ్లి ఓ పొదులో చిక్కుకొని ఉన్న కొండచిలువను అతి సాహసంతో పైకి తీశారు.ఆ సమయంలో కొండచిలువ అతన్ని కూడా చుట్టుకుంది.అతి కష్టంపై దాన్ని బయటకు తేవడంతో ఇరుగుపొరుగు వాళ్ళంతా ఊపిరి పీల్చుకున్నారు.కిరణ్ సహసాన్ని డిజిఎం ఈ సందర్భంగా అభినందించారు.

# ఈ నెల 28 నుండి "ఆల్ ఇండియా ఆన్ లైన్ డాన్స్ పోటీలు "

## విజేతలకు వికసిత్ భారత్ నృత్య ట్రోఫీ నగదు ప్రోత్సహకాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ (విశాఖపట్నం) ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీనుండి ఆల్ ఇండియా ఆన్ లైన్ డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఆర్.జానకి పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న సాంప్రదాయ నృత్య కళాకారుల ప్రతిభను మరింత ప్రోత్సహించే ఉద్దేశ్యంతో దేశభక్తి అంశంతో కూడిన బృంద నృత్యాలతో పాటుజానపద, శాస్త్రీయ నృత్యంశాల్లో డ్యూయెట్, గ్రూప్ విభాగాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. జూనియర్స్, సీనియర్స్ బృంద విభాగంలో ఫైనల్స్ విజేతలకు ప్రథమ బహుమతిగా 50 వేలు, ద్వితీయ బహుమతిగా 25 వేలు, తృతీయ బహుమతిగా 15 వేల రూపాయలను ట్రోఫీలతో పాటు అందించి ప్రోత్సహించనున్నామన్నారు. దేశభక్తి,జానపద, శాస్త్రీయ నృత్యంశాల్లో బృంద, డ్యూయెట్ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శనలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక ట్రోఫీలను ప్రదానం చేయడం జరుగు తుందన్నారు. ఈ పోటీ ల్లో 10 నుంచి 15 ఏళ్ళ లోపువారిని జూనియర్స్ గాను, 16 ఏళ్ళు పైబడిన వారిని సీనియర్స్ గానుపరిగణిస్తా మన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, నృత్యాలయాలు, సాంస్కృతిక సంస్థలకు చెందిన కళాకారులు ఈ పోటీల్లోపాల్గొనవచ్చున్నారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ ఆకర్షణీయమైన ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేస్తామన్నారు. ఆల్ ఇండియా స్థాయి ఆన్ లైన్ పోటీలో అత్యుత్తమంగాఎంపికైన డ్యూయెట్, బృందాలు విశాఖలో జరిగే గ్రాండ్ ఫైనల్స్ (ఆఫ్ లైన్)లో పాల్గొంటారని జానకి పేర్కొన్నారు. ఈ వేడుకలో గ్రాండ్ ఫైనల్స్ విజేతలకు వికసిత్ భారత్ నృత్య ట్రోఫీ - 2024 లతో పాటు నగదు ప్రోత్సాహకాలను ప్రముఖుల చేతులమీదుగా ప్రదానం చేస్తామన్నారు. ఆసక్తి గల వారు 8522990123 ఫోన్ లో సంప్రదించి ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

# విద్యా వారోత్సవాలు ప్రారంభం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక జిల్లా విద్యా శిక్షణ సంస్థలో విద్యా వారోత్సవాలు( శిక్ష సప్తహ్) ప్రారంభమయ్యాయి. కార్యక్రమం ను ప్రారంభించిన డైట్ ప్రిన్సిపాల్ జ్యోతి కుమారి మాట్లాడుతూ నెప్(2020) ప్రారంభించిన 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా సర్వ శిక్ష అభియాన్( అమరావతి) సూచనల మేరకు భీమిలి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యావారోత్సవలను నిర్వహించనున్నామని, దీనిలో భాగం గా డైట్ అధ్యాపకులు జిల్లా లో గల వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యం, విద్యార్థుల సృజనాత్మకత తదితర అంశాలను పరిశీలించనున్నారని ఆమె అన్నారు

అనంతరం డైట్ సమావేశ మందిరం లో బోధన, అభ్యసన ప్రక్రియ, బోధన పరికరాల పాత్ర తదితర అంశాల పై సదస్సు నిర్వహించబడినది.కార్యక్రమం లో డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, మాణిక్యం నాయుడు సుధాకర్, సోమయాజులు,మహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందింపజేయాలి : డైట్ ప్రిన్సిపాల్



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థుల్లో గల సృజనాత్మకతను పెంపొందించే విధం గా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యా శిక్షణ సంస్థ( డైట్) ప్రిన్సిపాల్ జ్యోతి కుమారి కోరారు. స్థానిక జీవీఎంసీ నెహ్రూ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్ష సప్తహ్ (విద్యా వారోత్సవాలు) కార్యక్రమం లో భాగం గా ఏర్పాటు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా లో ముఖ్య అతిధిగా హాజరైన ఆమె విద్యార్థులు తయారు చేసిన పలు విద్యా నమూనాలను పరిశీలించారు. కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుమల శ్రీదేవి, ఉపాధ్యాయులు వెరిపండా నాగభూషణం, డైట్ అధ్యాపకులు మాణిక్యం నాయుడు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం ఏర్పాటు అనుమతి ఈయరాదు : సీఐటీయు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోన్ 2 వ డివిజన్ స్థానిక తగరపువలస పరిధి గొల్లవీధిలో మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతి ఈయరాదని ఎస్ఈబి సిఐ కు, జోనల్ కమిషనర్ లను సీఐటీయూ కోరింది. సోమవారం సీఐటీయూ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి తదితరులు అధికారులను కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గొల్ల వీధి లో ఎన్ టి ఆర్ విగ్రహ ప్రాంతం లో నివాస స్థలాలు, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతం లో మద్యం దుకాణం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని, దీనివల్ల సమస్యలు వచ్చే అవకాశం ఉన్నట్లు ఆ ప్రాంతమహిళలు తెలిపారని దీని దృష్ట్యా అక్కడ మద్య దుకాణం ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఈయరాదని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమం లో గొల్లవీధికి చెందిన సీలాతి రాము, దువ్వి రమణ, నర్సింగరావు, సంతోషి, కొండమ్మ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## గవరపాలెం కనక దుర్గమ్మ వారికి 1/2 కేజీ వెండి బహుకరించిన పలాస భక్తుడు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గవరపాలెం శతకం పట్టు లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి కి పలాస వాస్తవ్యులు పందిరి రామారావు 1/2 కేజీ వెండి అమ్మవారికి బహుకరించారు. ఆయన్ను ఆలయ నిర్వాహకులు కాంద్రేగులనాయుడు ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు బాబు పంతులు ఆలయ విశిష్టతను రామారావు కి వివరించారు . ఆయన చేత అమ్మవారికి పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంలో కాంద్రేగులనాయుడు కీలక భూమిక పోషిస్తారని రామారావు, కొనియాడారు. దసరా ఉత్సవాలు గురించి ఎస్ఎం నాయుడు రామారావు కి వివరించారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎం నాయుడు దంపతులు దంపతులు బుద్ధ భూలోక నాయుడు దంపతులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికే గ్రీవెన్స్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమం నిర్వహించిన పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపీఎస్., పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటి సారిగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించినారు. జరిగిన ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పోలీస్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపీఎస్‌లి., ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదుదారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులుకు తక్షణమే తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 10 ఫిర్యాదులు అందాయి.ప్రతి సోమవారం జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ స్పందన కార్యక్రమంలోఎస్పీ తో పాటుగా ఎస్పీ సిఐ సిఎచ్.లక్ష్మణ రావు,డి.సి.ఆర్.బి. సిఐ బి.ఎం.డి. ప్రసాద్ రావు, డి.సి.ఆర్.బి. ఎస్ ఐ. గోవింద రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా సుందరయ్య (బాబి)



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కర్రి వేణు మాధవ్ ఆదేశాల మేరకు అనకాపల్లి కి చెందిన వెదురుపర్తి సుందరయ్య( బాబి ) ను అనకాపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని స్వర్ణకార కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని సంఘ పెద్దలందరికీ కలుపుకొని అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని తక్షణమే ఈ నియామకం అమల్లోకి వస్తుంది. బాబి కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కుర్లపల్లి రంగాచారి ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం. పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు కోటిపల్లి శ్రీను, కొమ్మోజు మల్లిబాబు, అమ్మోజి శ్రీను. తదితరులు ఉన్నారు.

# మచిలీపట్టణం సుందరంగా మారాలంటే ఐ ఏ ఎస్ అధికారి కమీషనర్ గా రావాలి!

### మంత్రి కొల్లు రవీంద్రకు ప్రజల విజ్ఞప్తి



హైని హైస్కూల్ ముందు మేయిన్ రోడ్ పై గేదెల సమూహం



రైతు బజార్ ముందు మెయిన్ రోడ్ పై ఆవుల స్వైయిర విహారం

మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ): కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్టణం,పట్టణం స్థాయి నుండి నగరంగా మారినప్పటికి రూపురేఖలు మరింత దిగజారినట్లు నగర ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్క పన్నులు పెంచటం మినహా మరి ఏ ఇతర అభివృద్ధి లేదని వాపోయారు.

దశాబ్దం క్రితం రోడ్ వెడల్పు పేరుతో ఎందరో వ్యాపారాలు చేసుకునే షాపులను కొట్టివేశారు. రోడ్లు వెడల్పు అయ్యాయి, అయితే ఆ కొట్టేసిన కొట్ల ముందు మరింత ముందుకు రోడ్లపైకి వచ్చి చిరువ్యాపారులు రోడ్ సగానికి ఆక్రమించటంతో రోడ్లు పూర్వంకంటే మరింత ఇరుకుగా మారటం ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. ఇక యధాప్రకారం మరొక తీర్చలేని సమస్య.రోడ్లపై పశువుల వీర విహారం. మేమున్నామని అప్పుడప్పుడు నగరపాలకశాఖ పశువులు తిరిగితే అది చేస్తాము ఇది చేస్తామంటూ ప్రకటనలివ్వటం మామూలే. అయినా ఏరోజు పశువులు రోడ్లపైకి రాని రోజు అంటూ లేదని, అరికట్టలేనప్పుడు ఇలా ప్రకటనలిచ్చి నగరపాలక సంస్థ తెల్ల పేపర్లు వృధా చెయ్యవద్దని గత నెలలో పశువుల పోరాటంలో పశువులు రోడ్ మీద వెళుతున్న ద్విచక్ర వాహనం మీదపడగా పడిపోయిన వ్యక్తి డివైడర్ కొట్టుకుని, 12 రోజులు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అయన బంధువులు ఇలా వ్యాఖ్యానిస్తున్నారు.

రోడ్లపై వర్షపు నీరుంటే గతంలో ఇంజన్లు పెట్టి తోడివేసేవారు. ఆమాటే లేదు ఇప్పుడు.పార్కులు, ప్రభుత్వ స్థలములే కాక రోడ్లు కూడా విచ్చల విడి ఆక్రమణలతో పట్టణం రూపు రేఖలు పోయాయి. రోడ్లపై పశువుల సంచారంతో ఎప్పుడు మీద పడతాయో తెలియని భయం. ఇలా అనేకసమస్యలు నగరాన్ని పట్టిపడిస్తున్నాయని, నగరంలోని ప్రధాన రహదారుల్లో ఆక్రమణలు తొలగిస్తే పట్టణమునకి మంచి కళాకాంతులు వస్తాయని ఒక అధికార ప్రజాప్రతినిధి వ్యాఖ్యానిచటం గమనార్హం. ఇవి అన్ని చెయ్యాలంటే గ్రేడ్ వన్నే, టూనో కమిషనర్లు సరిపోరు. నగరపాలక సంస్థ అయింది కనుక ఐ ఏ ఎస్ అధికారిని కమిషనర్ గా నియమిస్తే తప్ప నిర్మోహమాటంగా ఆక్రమణలు తొలగించి వాటిని స్వాదీనం చేసుకుని, నగరములోని పార్కులు, ప్రభుత్వ స్థలాలు స్వాదీనం చేసుకుని,రోడ్లపై విచ్చలవిడిగా జరిగిన ఆక్రమణలు తొలగించి, అడ్డగోలుగా బజార్లపై సంచరిస్తూ ప్రమాధాసలు, తీవ్ర అసౌకర్యం కల్గించే పశువుల సంచారం అరికట్టటం, మురుగు నీటి సమస్యలు తీరతాయి . కనుక మచిలీపట్టణం పట్టణాభివృద్ధికి గతంలోనే కొల్లు రవీంద్ర మంత్రిగా వున్నప్పుడు పట్టణ అభివృద్ధికి డివైడర్లు, సెంటర్ లైటింగ్ లాంటి అభివృద్ధికి ఎనలేని కృషిచేసి, తిరిగి మంత్రి గా వచ్చిన సమర్థుడైన మంత్రి కొల్లు రవీంద్ర త్వరలో ఐ ఏ ఎస్ అధికారిని నగరపాలక సంస్థ కమీషనర్ గా పోస్టింగ్ వేయించి, పట్టణాన్ని సుందరంగా మార్చగలిగే సమర్థత కలిగిన నేత ఆయన మాత్రమే అని ఆ అధికార పక్ష నేత చెప్పారు.

## బడ్జెట్లో వినియోగదారుల హక్కులకు రక్షణేదీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వినియోగ దారుల హక్కుల రక్షణకు బడ్జెట్‌లో కనీస ప్రాధాన్యత లేదని కన్సూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకట రమణ విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ వినియోగ దారులపై ఆధారపడి ఉందన్న విషయాన్ని గుర్తించకపోవడం సిగ్గుచేటన్నారు. అంతన్నాడో ఇంతన్నాడో గంగరాజు ముంతమామిడి పండన్నాడో గంగ రాజు మేడన్నాడు మిద్దెన్నాడో గంగరాజు మొత్తానికో లేదన్నాడో గంగరాజు అన్న జానపద గేయాన్ని కేంద్ర బడ్జెట్ తలపిస్తోందని అన్నారు. ఆహార భద్రత నాణ్యత ప్రమాణాలు, ఈ-కామర్స్ వినియోగదారుల రక్షణ, వినియోగదారుల కమిషన్ల పరిపుష్టికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, ఆహార కల్తీ నిరోధానికి నిధులు కేటాయిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆ ఊసెత్తక పోవడం విచారకరమని వెంకటరమణ అన్నారు.

## వంద రోజుల లక్ష్యాలు సాధించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): గృహ నిర్మాణంలో వంద రోజుల లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. స్థానిక వనరులు ఉపయోగించి గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలని ఆయన అన్నారు. వన్ ధన్ వికాస్ కేంద్రాలు (విడివికె), లేదా స్థానికుల ద్వారా ఇటుకల తయారీ అచ్చటనే చేయడం తదితర అంశాలను పరిశీలించాలని ఆయన చెప్పారు. సామగ్రి సరఫరా చేయుటకు అవసరం మేరకు సహాయ సహకారాలు అందజేయుటకు ప్రయత్నించాలని ఆయన అన్నారు. తక్కువ ధరతో మంచి ఇల్లు పొందుటకు అన్ని అవకాశాలు కల్పించుటకు వినూత్నంగా ఆలోచించాలని సూచించారు. ఇంటి లోపలికి వెలుతురు, గాలి వచ్చే విధంగాను, చూడ ముచ్చటగా ఉండే ఇల్లు నిర్మాణం కావాలని ఆయన అన్నారు. పిఎం - జన్ మాన్ క్రింద మంజూరు చేసిన 2375 గృహాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. జన్ మాన్ ఇళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన చెప్పారు. సచివాలయం సిబ్బందిని అవసరం మేరకు వినియోగించు కోవాలని చెప్పారు. సొంత స్థలాల్లో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు నిర్మాణం వేగవంతం చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు మోహన రావు, సోమేశ్వర రావు, సి ఎల్ టి సి అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు సహకారం పై హర్షం - బొడ్డేడ మురళి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరిస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన మోడీ ప్రభుత్వం దానికి అనుగుణంగా ఈరోజు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి 15 వేల కోట్లు మంజూరు చేయడం ప్రధాని మోడీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాంకు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ తెలుగు యువత అనకాపల్లి పార్లమెంట్ అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి కృతజ్ఞతలు తెలిపారు. గత 35 రోజులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు పర్యాయాలు ఢిల్లీ పర్యటన చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తెలియజేస్తూ, వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డి అప్పులు చేసి అభివృద్ధిని కుంటి పరిచారని సదరు విషయం నిర్మల సీతారాంతో ప్రత్యేక సమావేశం లో వివరించి, రాష్ట్రానికి సహకరించాలని కోరారని అన్నారు. చంద్రబాబు చేసిన కృషి ఫలితంగా నేడు కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్ని విధాల సహకారం ఇస్తామని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తామని, అలాగే రహదారుల నిర్మాణాన్ని కూడా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రకారం రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఉత్తరాంధ్ర ప్రజలకు సాగునీరు తాగునీరు అందిస్తామని, పరిశ్రమలకు కేంద్ర సహకారం వల్ల రాష్ట్రంలో 13 శాతం ఉన్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు మెగా డీఎస్సీ ప్రకటించడం, ఉచిత ఇసుక విధానం తీసుకురావడంతో రాష్ట్రంలో 40 లక్షల మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించారని, సంక్షేమ కార్యక్రమాలు అమలకు 3000 నుండి 4000 పెన్షన్ పెంచి జూలై 1వ తేదీన ఒక్క రోజులోనే రాష్ట్ర చరిత్రలో 96 శాతం లబ్ధిదారులకు ఇంటి వద్దనే పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందని అన్నారు. కేంద్ర సహకారం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని చంద్రబాబు నాయుడు కలలకు సహకారం అందిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిజెపి నాయకత్వం పై రాష్ట్ర ప్రజలు సంతోషం హర్షం వ్యక్తపరుస్తున్నారని మురళి అన్నారు.

# భారతదేశ బడ్జెట్ 2024-25లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య కేటాయింపులు

విజయవాడ, (పీఐబీ):

1. భారతదేశానికి తూర్పున ఉన్న రాష్ట్రాలు సమృద్ధిగా, బలమైన సాంస్కృతిక సంప్రదాయాలను కలిగి ఉన్నాయి. బిహార్, జార?ండ్, పశ్చిమ బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ను కలుపుతూ దేశంలోని తూర్పు ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికి 'పూర్వోదయ' ప్రణాళిక రూపొందిస్తాం. మానవ వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఆర్థిక అవకాశాల కల్పనపై ఈ ప్రణాళిక దృష్టి పెడుతుంది. 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ఇంజన్‌గా ఆ ప్రాంతాన్ని మారుస్తుంది.

2. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం బలమైన ప్రయత్నాలు చేసింది. రాష్ట్రానికి రాజధాని ఉండాల్సిన అవసరాన్ని గుర్తించి, బహుపాక్షిక అభివృద్ధి సంస్థల ద్వారా ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందిస్తాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2024-25) 15,000 కోట్లు కేటాయిస్తాం. రాబోయే సంవత్సరాల్లో అదనపు మొత్తాలు అందిస్తాం.

3. ఆంధ్రప్రదేశ్, ఆ రాష్ట్ర రైతులకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు ఆర్థిక సాయం అందించడానికి, త్వరగా పూర్తి చేయడానికి భారత ప్రభుత్వం నిబద్ధతతో ఉంది. ఆ ప్రాజెక్టు మన దేశ ఆహార భద్రతను కూడా పెంచుతుంది.

4. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లోని కొప్పర్తి నోడ్‌బీ హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లోని ఓర్వకల్లు నోడ్‌లో నీరు, విద్యుత్, రైల్వే, రహదార్లు వంటి మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తాం. ఆర్థికాభివృద్ధికి మూలధన పెట్టుబడుల కోసం ఈ సంవత్సరం అదనపు కేటాయింపులు అందిస్తాం.

5. చట్టంలో పేర్కొన్న విధంగా రాయలసీమ, ప్రకాశం, ఉత్తర కోస్తాంధ్రలోని వెనుకబడిన ప్రాంతాలకు గ్రాంట్లు అందిస్తాం.

## బండారుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పైల బ్రదర్స్



పరవాడ, (విశాఖ సమాచారమ్): మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తనయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వెన్నెలపాలెం తమ స్వగృహం నందు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పైలా రామచంద్రరావు సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పైల సన్యాసినాయుడు, బీసీ సెల్ కార్యదర్శి తేలు చలపతిరావు, పిల్ల జగదీష్, గణపర్తి ఈశ్వరరావు, గండి నాని మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సినిమా



## హిట్ కాంబినేషన్ క్లాష్.. రికార్డ్ రిపీటయ్యేనా?



టాలీవుడ్ లో ఒకే రోజు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడటం అప్పుడప్పుడు జరుగుతూ ఉంటుంది. స్టార్స్ నుంచి టైర్ 2 హీరోల వరకు అందరూ ఇలా ఒకే రోజు తమ సినిమాలని రిలీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ పోటీలో ఒక్కోసారి ఒక్కో హీరో విన్నర్ అవుతారు. కొన్నిసార్లు ఇద్దరు హీరోలు సక్సెస్ లు అందుకుంటారు. స్టార్ హీరోలలో మెగాస్టార్ చిరంజీవి, బాలయ్య మధ్య ఇలాంటి పోటీ గతంలో నడిచింది. అలాగే చాలా మంది హీరోల మధ్య ఈ కాంపిటేటివ్ ఫైటింగ్ ఉంటుంది. మాస్ మహారాజ్ రవితేజ, ఉస్తాద్ రామ్ పోతినేని 2021లో సంక్రాంతి రేసులో బాక్సాఫీస్ దగ్గర పోటీ పడ్డారు. రామ్ పోతినేని కిషోర్ తిరుమల దర్శకత్వంలో రెడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. రవితేజ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేసిన క్రాక్ సినిమా రిలీజ్ చేశారు. వీటిలో రెడ్ మూవీ సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. క్రాక్ సినిమా అయితే రవితేజ కెరియర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్స్ లో ఒకటిగా నిలిచింది. అలా ఇద్దరు పోటీపడి బాక్సాఫీస్ దగ్గర సక్సెస్ లు అందుకున్నారు. మరోసారి 2024 ఆగష్టు 15న రవితేజ, రామ్ పోతినేని మరోసారి బాక్సాఫీస్ ఫైట్ కి రెడీ అయ్యారు. రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాడు. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమా తెరకెక్కింది. రామ్ బ్లాక్ బస్టర్ హిట్ మూవీ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో డబుల్ ఇస్మార్ట్ వస్తోంది. అందుకే దీనిపై హైప్ ఉంది. ఆగష్టు 15న ఈ చిత్రం ఐదు భాషలలో రిలీజ్ కాబోతోంది. అదే మాస్ మహారాజ్ రవితేజ మిస్టర్ బచ్చన్ సినిమాతో థియేటర్స్ లోకి రాబోతున్నారు. హరీష్ శంకర్ దర్శకత్వంలో కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రం తెరకెక్కింది. మిరపకాయ్ లాంటి హిట్ తర్వాత హరీష్, రవితేజ కలయికలో వస్తోన్న సినిమా కావడంతో మిస్టర్ బచ్చన్ పై హైప్ ఉంది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ ఫైట్ లో ఎవరు విన్ అవుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 2021 తరహాలో ఇద్దరు కూడా సక్సెస్ లు అందుకొని మళ్ళీ అప్పటి రికార్డ్ ని రిపీట్ చేసే ఛాన్స్ ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ రెండు చిత్రాలపైనా ప్రేక్షకులలో పాజిటివ్ వైబ్ ఉంది. ఇద్దరు హీరోలు వరుస ఫెయిల్యూర్స్ తర్వాత ఈ చిత్రాలతో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు.

## బాలయ్య మళ్లీ సంక్రాంతి ట్రీట్..!




సీనియర్ హీరోల్లో వరుస సూపర్ హిట్లతో సూపర్ ఫాంలో ఉన్న డైరెక్టర్ బాలకృష్ణ ప్రస్తుతం కె ఎస్ బాబీ డైరెక్షన్ లో ఒక ప్రాజెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. సితార, ఫార్చ్యూన్ ఫోర్ మూవీస్ కలిసి చేస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో శ్రద్ధ శ్రీనాథ్, ఊర్వశి రౌతెలా హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సినిమా దాదాపు పూర్తి కావొచ్చిందని తెలుస్తుండగా రిలీజ్ డేట్ ఎప్పుడన్నది ఇంకా వెల్లడించలేదు. ఈమధ్య స్టార్ సినిమాలు రిలీజ్ డేట్ అనౌన్స్ చేసి తీరా టైం దగ్గర పడుతున్న తరుణంలో రిలీజ్ వాయిదా వేస్తున్నారు. ఇప్పటికే ఈ ఇయర్ రాబోయే చాలా సినిమాలు రిలీజ్ పోస్ట్ పోన్ చేసుకున్నాయి. ఐతే బాలయ్య సినిమా అలా కాకుండా ఒక పర్ఫెక్ట్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. బాలకృష్ణ కె ఎస్ బాబీ కాంబినేషన్ మొదటిసారి కలిసి చేస్తున్న సినిమాగా ఇది నందమూరి ఫ్యాన్స్ కే కాదు మాస్ ఆడియన్స్‌కు మంచి ట్రీట్ అందిస్తుందని అంటున్నారు. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమా చేసిన బాబీ బాలకృష్ణతో కూడా మరో హిట్ కొట్టాలని చూస్తున్నాడు. ఈ సినిమాకు వీర మాస్ అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఐతే ఈ సినిమాను ముందు డిసెంబర్ రేసులో దించాలని అనుకున్నారు. సినిమా ముందే పూర్తైతే దసరాకి రిలీజ్ ప్లాన్ చేయాలని ఫిక్స్ అయ్యారు. కానీ ఏపీలో ఎలక్షన్స్ వల్ల అది కుదరలేదు. అందుకే సినిమాను డిసెంబర్ లో తీసుకు రావాలని అనుకున్నారు. కానీ ఇప్పుడు డిసెంబర్ లో కూడా రిలీజ్ లు ఎక్కువ అవ్వడం వల్ల ఏకంగా సంక్రాంతికి వచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. సంక్రాంతికి ఇప్పటివరకైతే చిరు విశ్వంభర అనౌన్స్ చేశారు. రవితేజ సినిమా కూడా ఒకటి రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ కూడా పొంగల్ రేసులో ఉండే ఛాన్స్ ఉంది. వీటితో పాటుగా బాలయ్య సినిమా కూడా ఉంటుందని అంటున్నారు. సంక్రాంతికి వచ్చిన బాలకృష్ణ సినిమాలు దాదాపు అన్నీ సూపర్ హిట్ అయ్యాయి. లాస్ట్ ఇయర్ కూడా వీర సింహా రెడ్డి వచ్చింది. ఐతే ఈ ఇయర్ సంక్రాంతి వదిలేసిన బాలయ్య నెక్స్ట్ పొంగల్ కి మాత్రం వీర మాస్ తో రావాలని చూస్తున్నాడు. బాలయ్య సినిమా సంక్రాంతికి వస్తే మిగతా సినిమాల రిలీజ్ ల విషయంలో మరోసారి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పొచ్చు.

## అరియానా పాప స్టన్నింగ్ లుక్స్.. ఫిదా అవ్వాల్సిందే..



అరియానా గ్లోరీ.. హీరోయిన్లకు మించిన క్రేజ్ ను సోషల్ మీడియా ద్వారా సంపాదించుకున్న విషయం తెలిసిందే. నార్మల్ యాంకర్ గా ఉన్న అరియానా.. ఆర్జీవీని ఇంటర్వ్యూ చేసి ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చేసింది. అందులో అరియానా తొడలపై రామ్ గోపాల్ వర్మ చేసిన వెకిలి కామెంట్లు అప్పట్లో తెగ వైరల్ అయ్యాయి. దీంతో విపరీతమైన పాపులారిటీని దక్కించుకుంది. ఆ క్రేజ్ కారణంగానే బిగ్ బాస్ ఆఫర్ కొట్టేసింది అమ్మడు. అయితే బిగ్ బాస్ షోలో తన అందం, ఆటతో అందరినీ అలరించింది. తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైంది. బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చాక కూడా ఆర్జీవీతో కలిసి వర్కౌట్స్, ఇంటర్వ్యూలు చేస్తూ మళ్ళీ సంచలనం సృష్టించింది. కొత్తవి, పాతవి అలా అన్ని వీడియోలు వైరల్ అయ్యాయి. ఆ తర్వాత పలు షోలకు యాంకరింగ్ చేసి సందడి చేసింది బ్యూటీ. ప్రస్తుతం అనేక వెబ్ సిరీసుల్లో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. తనను తాను ప్రమోట్ చేసుకోవడంలో భాగంగా.. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అందాలు ఆరబోస్తుంటోంది అరియానా. గ్లామర్ ట్రీట్స్ ఇస్తూ కుర్రాళ్ల మతులు పోగుడుతుంటోంది. స్కిన్ షోలో హద్దులు చెరిపేసి పోజులు ఇస్తోంది అమ్మడు. హీరోయిన్లతో సమానంగా ఫోటో షూట్స్ చేస్తూ అదరగొడుతుంటోంది. తన లేలేతప్రాయాలను నెట్టింట షేర్ చేస్తూ అలరిస్తుంటోంది. తాజా అదిరిపోయే పిక్స్ ను షేర్ చేసింది అరియానా. టార్న్ జీన్ ప్యాంట్, వైట్ ఇన్నర్ తో ఫోటోలు దిగి మైండ్ బ్లాక్ చేసింది అమ్మడు. నాభి, ఎద అందాలతో కవ్విస్తోంది. నడుమును వయ్యారంగా చూపిస్తూ మాయ చేస్తోంది. హీట్ పుట్టించే ఫోజులతో సెగలు పుట్టిస్తోంది. ఓ రేంజ్ లో ఎక్స్పోసన్స్ ఇస్తూ అందరినీ ఫ్లాట్ చేస్తోంది. స్టన్నింగ్ లుక్స్ తో ఫిదా చేస్తోంది. మోడ్రన్ ఔట్ ఫిట్ లో అమ్మడు దిగిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అరియానా పిక్స్ చూసి ఫ్లాట్ అయిన కుర్రాళ్ళు.. లైకుల వర్షం కురిపిస్తున్నారు. ఫైర్ ఎమోజీస్ పెడుతూ కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. అమ్మడి బ్లాస్టింగ్ అందాలు చూసి మైమరచిపోయినట్లు చెబుతున్నారు. బ్యూటీ అందాల జాతరకు ఎవరైనా ఫ్లాట్ అవ్వకుండా ఉంటారా అని అంటున్నారు. బిగ్ బాస్ పిల్ల పిక్స్ ను తెగ షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. మరి యూత్ కు నిద్ర లేకుండా చేస్తున్న అరియానా పిక్స్ ను మీరు చూశారా?

## సమంత రహస్య ప్రపంచం ఎవరికైనా తెలుసా?



సమంత రూత్ ప్రభు ఎవరికీ తెలియని ఓ రహస్య ప్రపంచంలోకి వెళ్లిపోతోందా? అంటే అవుననే అంటున్నారు. అయితే ఎప్పుడు.. ఎక్కడ.. ఎలా? అనే సందేహాలు ఎవరికైనా కలగడం సహజం. వివరాల్లోకి వెళితే.. సమంత రూత్ ప్రభు ఇటీవల కొన్ని వ్యక్తిగత ఎపిసోడ్ల తర్వాత 'ఖుషి' అనే రెగ్యులర్ కమర్షియల్ సినిమాలో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్ కి వెళ్లిపోతోంది అంటూ ప్రచారం సాగినా అవన్నీ పుకార్లుగానే మిగిలాయి. అక్కడ సల్మాన్, షారూఖ్ వంటి పెద్ద స్టార్ల సరసన నటించే అవకాశం ఉందని కూడా ప్రచారం సాగింది. కానీ ఏదీ వర్కవుట్ కాలేదు. కానీ ఇప్పుడు తన స్నేహితులు రాజ్ అండ్ డీకేతో కలిసి ముచ్చటగా మూడోసారి పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ కోసం పని చేయనుంది. అది కూడా ఓ వెబ్ సిరీస్ కోసం. ఈ సిరీస్ నిజంగా ఉత్కంఠ రేకెత్తించే ఎలిమెంట్స్ తో తెరకెక్కనుంది. ఇంకా చెప్పాలంటే అనేక అవార్డులు రివార్డులతో సంచలనం సృష్టించిన 'తుంబాడ్' తరహాలో ఒక రహస్య ప్రపంచంలో సాగే కథలోకి సమంత వెళ్లిపోనుందట. ఇందులో సామ్ పాత్ర కూడా అంతే ప్రత్యేకంగా ఉంటుందని చెబుతున్నారు. ఈసారి తుంబాడ్ దర్శకుడు రాహి అనీల్ బార్వే రూపొందించనున్న తాజా వెబ్ సిరీస్ టైటిలే ఉత్కంఠను పెంచింది. రక్త్ బ్రహ్మాండ్-అనేది టైటిల్. టైటిల్ కి తగ్గట్టే కథాంశం ఉత్కంఠ కలిగిస్తుందని చెబుతున్నారు. అభిమానం, కుట్రలు, ప్రేమ, త్యాగం, విధితో కూడిన ఉత్కంఠభరితమైన కథను తెరపై చూపించనున్నారట. ఒక ప్రత్యేకమైన రహస్య ప్రపంచంలోకి ఆడియెన్ ని తీసుకెళ్లేందుకు క్షణక్షణం టెన్షన్ ను అనుభవించేందుకు అవసరమైన సరంజామాను దర్శకుడు సిద్ధం చేసారట. దీనిని తొలుత సినిమాగా తీయాలనుకున్నా కథ స్పాన్ పరంగా పునరాలోచించి ఒక వెబ్ సిరీస్ అయితే న్యాయం చేయగలమని దర్శకనిర్మాతలు ఇలా ప్లాన్ చేసారని తెలిసింది. అయితే ఈ సిరీస్ లో సమంత పాత్ర ఎలా ఉంటుందో మాత్రం దర్శకుడు ఇంకా రివీల్ చేయలేదు. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్, వామికా గబ్బి ఇతర పాత్రధారులు. రాజ్ అండ్ DK క్రియేటివ్ పార్ట్ లో ఉన్నారు. నిర్మాతలుగా కొనసాగుతారు. ఫ్యామిలీమ్యాన్ 2, సిటాడెల్: హనీ బన్నీ తర్వాత రాజ్ అండ్ డీకేతో సమంతకు మూడో అవకాశం ఇది. మరోసారి తన బ్రాండ్ ని పెంచే సిరీస్ ని వారు అందిస్తారని సమంత నమ్మకంగా ఉంది. ముఖ్యంగా తుంబాడ్ దర్శకుడి క్రియేటివ్ ప్రపంచం తనకు మంచి పేరు తెస్తుందని కూడా సమంత భావిస్తోందట. సమంత ఈ సిరీస్ తో పాటు ఒకే ఒక్క సినిమాలో నటిస్తోంది. అది కూడా తన సొంత బ్యానర్ సినిమా. బంగారం అనే టైటిల్ ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఎన్టీఆర్, పవన్.. కిక్కిచ్చేలా ధనుష్ కామెంట్!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ రాయన్ సినిమాతో జులై 26న ప్రేక్షకుల ముందుకి రాబోతున్నారు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా ఈ సినిమా సిద్ధమైంది. కంప్లీట్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో మూవీ ఉండబోతుందని తాజాగా వచ్చిన టీజర్ బట్టి తెలుస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాదులో గ్రాండ్ గా నిర్వహించారు. హీరో ధనుష్ ఈ ఈవెంట్ లో పాల్గొని సినిమా గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు షేర్ చేసుకున్నారు. అలాగే తెలుగులో ప్రస్తుతం ఉన్న స్టార్ హీరోలైన అల్లు అర్జున్, రామ్ చరణ్, ఎన్టీఆర్లలో ఎవరితో మల్టీస్టారర్ చేయాలనుకుంటున్నారు అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. జూనియర్ ఎన్టీఆర్ తో మల్టీస్టారర్ మూవీ చేయాలనే ఆలోచన ఉందని తన మనసులో మాటని బయటపెట్టారు. అయితే తెలుగులో తన ఫేవరెట్ హీరో అంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అని చెప్పుకొచ్చారు. ఇతర హీరోల ఫ్యాన్స్ ఎవరు దయచేసి హర్ట్ అవ్వద్దు అని చెప్తూనే తన ఫేవరెట్ హీరో పవన్ కళ్యాణ్ అని ధనుష్ క్లారిటీ ఇచ్చారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పేరు చెప్పగానే ఈవెంట్ ఒక్కసారిగా ప్రేక్షకుల రీ సౌండ్ తో నిండిపోయింది. ఇదిలా ఉంటే ధనుష్ ఇప్పటికే తెలుగులో వెంకీ అట్లూరి దర్శకత్వంలో సార్ మూవీ చేసి బ్లాక్ బాస్టర్ హిట్ అందుకున్నారు. ఇప్పుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కింగ్ నాగార్జున తో కలిసి మల్టీస్టారర్ చిత్రంగా కుబేర మూవీ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. కుబేర సినిమా వచ్చే ఏడాది ఆరంభంలో పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ అవ్వనుందని సమాచారం. రాయన్ సినిమా టీజర్ తెలుగు ప్రేక్షకులకి కనెక్ట్ కావడంతో మూవీ పైన అంచనాలు బాగానే క్రియేట్ అయ్యి ఉన్నాయి. కచ్చితంగా ఈ సినిమాతో మరో హిట్ ని తెలుగులో ధనుష్ సొంతం చేసుకుంటాడని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే తెలుగులో కింగ్ నాగార్జునతో మల్టీస్టారర్ చిత్రాన్ని ధనుష్ చేస్తున్న నేపథ్యంలో నెక్స్ట్ ఎన్టీఆర్ మూవీ ఎక్స్ పెక్ట్ చేయొచ్చని సినీ విశ్లేషకులు అంటున్నారు. ప్రస్తుతం సౌత్ లో పాన్ ఇండియా కల్చర్ నడుస్తోంది. స్టార్ దర్శకులు లార్జర్ దెన్ లైఫ్ కథలను రెడీ చేస్తున్నారు. దీంతో మల్టీస్టారర్ సాధ్యమయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పొచ్చు. ఒకవేళ ఈ కాంబోలో మూవీ తెరకెక్కితే మాత్రం ఖచ్చితంగా సౌత్ ఇండియాలోనే బిగ్గెస్ట్ మల్టీస్టారర్ చిత్రంగా అది మారే అవకాశాలు ఉన్నాయని చెప్పొచ్చు.

# అనకాపల్లి అభివృద్ధిని పట్టించుకోని జీవీఎంసీ : ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి, భీమిలి మున్సిపాలిటీలు జీవీఎంసీ లో విలీనం అయినప్పటికీ ఈ రెండు ప్రాంతాల్లో కనీసం అభివృద్ధిని జీవీఎంసీ పట్టించుకోవడంలేదని, అసలు ఈ రెండు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నాయా అన్న విషయాన్ని అధికారులే మర్చిపోయారనే అంశాన్ని అసెంబ్లీలో రామకృష్ణ లేవనెత్తారు, కొత్త ప్రాంతాల అభివృద్ధిలో నిర్లక్ష్యం బాగా కనబడుతుందని , కనీస అవసరాలు అయినటువంటి డ్రైనేజీ వంటివి కూడా లేకుండా పోయాయని, విశాఖపట్నం నగరంలో మాదిరిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం కూడా వీటన్నిటి వద్ద రావాలని ఇప్పుడున్న డ్రైనేజీ వ్యవస్థ కొనసాగితే ఎక్కడికక్కడ కనెక్టివిటీ లేక డ్రైనేజీలు పారకపోవడం మూలాన దోమల బెడద కూడా ఎక్కువ అవుతుందని తద్వారా వ్యాధులు కూడా ప్రబలే అవకాశం ఎక్కువ ఉందని గుర్తు చేస్తూ వీటిని నిర్మూలించి అభివృద్ధి పథంలో ఈ రెండు ప్రాంతాల్ని నడిపించేందుకు ప్రభుత్వం వద్ద మంత్రిగారి వద్ద ఈ విధమైన ప్రణాళికలు ఉన్నాయో చెప్పాలని విన్నవించారు అలాగే గత ప్రభుత్వంలో విశాఖపట్నం అనకాపల్లి అలాగే భీమిలి ఈ మూడు ప్రాంతాల్ని కూడా కనెక్ట్ చేస్తూ నిర్మాణం చేయాల్సిన మెట్రో ప్రాజెక్ట్ ని ఏ విధంగా పక్కన పెట్టారో అన్న అంశాలను కూడా సభ దృష్టికి తీసుకువస్తూ త్వరితగతిన వీటిని పూర్తి చేసేందుకు ఒక యాక్షన్ ప్లాన్ ని రూపొందించాలని ప్రభుత్వానికి సూచించారు అలాగే శాసనసభ్యులు లేవనెత్తిన అంశాలపై సంబంధిత శాఖ మంత్రి వర్యులు నారాయణ వివరణ ఇస్తున్న సమయంలో అనకాపల్లి ప్రాంతానికి అత్యంత ఇబ్బందికరమైనటువంటి మున్సిపల్ డంపింగ్ యార్డ్ అంశాన్ని కూడా లేవనెత్తారు, దేశంలోనే ఎక్కడా కూడా నగరం నడిబొడ్డున మున్సిపల్ ఆఫీసులో డంపింగ్ యార్డ్ అనేది నిర్వహణ ఉండదని ఒక్క అనకాపల్లి లోనే ఇలా ఉందని, వెంటనే దీన్ని తరలించేందుకు చర్యలు చేపట్టి అనకాపల్లి ప్రజలకు మేలు చేయాలని కోరారు.

# దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీస్ లీప్ ఇన్ ఏఐ షేపింగ్ ది ఫ్యూచర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కాలేజీ ఒక సంచలనాత్మక విద్యా వెంచర్‌కు పరాకాష్టగా నిలిచింది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు లైవ్ ప్రాజెక్ట్‌లపై 45 రోజుల ఇంటెన్సివ్ కోర్సు నిర్వహించబడింది . డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ , డాటప్రో అధ్వర్యం లో నిర్వహించిన కోర్స్ దీనిలో విద్యార్థులలో అత్యాధునిక నైపుణ్యాలను పెంపొందించడంలో మరియు ఇన్ స్టిట్యూట్ యొక్క నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సి ఎస్ ఈ) చివరి సంవత్సరం విద్యార్థులకు ఏఐ యొక్క ప్రాక్టికల్ అప్లికేషన్‌ల గురించి సంపూర్ణ అవగాహనను అందించడానికి, ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ పద్ధతులను కలిపి ఒక హైబ్రిడ్ లెర్నింగ్ మోడల్‌ను అందించడానికి ఈ ప్రోగ్రామ్ నిశితంగా రూపొందించబడింది. ఏఐ యొక్క సంక్లిష్టతలను నావిగేట్ చేయడానికి పాఠ్యప్రణాళిక రూపొందించబడింది, ఇది ఆవిష్కరణలో ముందంజలో ఉంది మరియు ప్రపంచవ్యాప్తంగా విభిన్న రంగాల పురోగతికి సమగ్రమైనది. ఈ సందర్భంగా ఇన్సిట్యూట్ చైర్మన్, దాడి రత్నాకర్ , మాట్లాడుతూ ప్రపంచాన్ని మరింత చురుకైన, అనుసంధానించబడిన భవిష్యత్తు వైపు నడిపించగల సామర్థ్యం ఉన్న ప్రతిభను పెంపొందించే డైట్ యొక్క దృక్పథానికి ఇది నిదర్శనంగా గుర్తించబడుతుంది అని తెలియజేసారు . ఈ కార్యక్రమం యొక్క విజయం స్ఫూర్తిదాయకం, ఇది ప్రతిభకు ఇంక్యుబేటర్‌గా ఇన్‌స్టిట్యూట్ పాత్రను సూచిస్తుంది మరియు అకడమిక్ సాధన మరియు పరిశ్రమ డిమాండ్‌కు మధ్య వారధిగా ఉంది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంటరావు విద్యార్థులను అభినందిచారు . పాల్గొనేవారు కేవలం సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని సమీకరించడమే కాకుండా లైవ్ ప్రాజెక్ట్‌ల అమలు ద్వారా వారి కొత్త నైపుణ్యాన్ని కూడా ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్‌లు పార్కిన్సన్స్ వ్యాధిని గుర్తించడం నుండి ఏఐ ఏజెంట్ల అభివృద్ధి వరకు, ఆసుపత్రి నిర్వహణ వ్యవస్థలను మెరుగుపరచడం నుండి పంట దిగుబడిని అంచనా వేయడం వరకు అనేక రకాల అప్లికేషన్‌లను విస్తరించాయి. ఇటువంటి అనుభవపూర్వకమైన అభ్యాసం అమూల్యమైనది, నిరంతరం అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రకృతి దృశ్యంలో అభివృద్ధి చెందడానికి మరియు ఆవిష్కరణలకు చతురతతో విద్యార్థులను సన్నద్ధం చేస్తుంది.

గౌరవనీయమైన సి ఎస్ ఈ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్. కె. సుజాత మాట్లాడుతూ ఏఐ యొక్క సర్వవ్యాప్త ప్రభావాన్ని , సామాజిక నిబంధనలు మరియు కార్యాచరణ ఫ్రేమ్‌వర్క్‌లను మార్చగల దాని సామర్థ్యంపై దృష్టిని ఆకర్షించారు. ఏఐని వివిధ విభాగాల్లో పొందుపరచడం యొక్క ఆవశ్యకతను ఆమె నొక్కిచెప్పారు. విద్యార్థులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకి ఇటువంటి నూతన విజ్ఞానం పైన కోర్సెస్ నిర్వహిచినందుకు మానేజ్మెంట్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. శ్యామ్ ప్రసాద్, డీన్ అడ్మిన్ డా. ఈశ్వర్ రావు ,అకాడమిక్ కోఆర్డినేటర్ .కృష్ణ నాగ్ , మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఆర్ఓ వాటర్ ప్లాంట్ల తనిఖీలు



**విజయనగరం:** జిల్లా ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందించడానికి కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా అనధికారిక ఆర్ఓ వాటర్ ప్లాంట్లపై దృష్టి సారించారు. జిల్లాలో అన్ని వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. దీంతో ఈ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి మొదలయ్యింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వాటర్ ప్లాంట్లను తాశిల్దార్లు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తనిఖీలు చేశారు. మున్సిపల్ ప్రాంతాల్లో కమిషనర్ల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాటికి అన్ని ప్లాంట్లను తనిఖీ చేసి, నివేదిక అందజేయాలని కలెక్టర్ ఆదేశించడంతో, ప్రస్తుతం మున్సిపల్ యంత్రాంగాలు ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నాయి.

జిల్లాలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, ఫుడ్ సేఫ్టీ వారి నుంచి అనుమతి పొందిన ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంటు కేవలం 17 ఉన్నాయి. ఈ ప్లాంటు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నిర్వహిస్తున్నారు. ఇవి కాకుండా మరో 63 ప్లాంటు ఎటువంటి అనుమతులు లేకుండానే నీటిని ప్యాక్ చేసి, ప్యాకెట్లు, లీటరు బాటిల్లలో విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఇటువంటి ఆర్వో ప్లాంట్లపై ఇప్పుడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. అనుమతి లేని ప్లాంట్ల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. అదేవిధంగా ట్రస్ట్ ల పేరుతో చాలా చోట్ల వాటర్ ప్లాంటు నిర్వహిస్తున్నారు. వీరు 20 లీటర్ల క్యాన్లతో త్రాగు నీటిని విక్రయిస్తున్నారు. ఇంటింటికి కూడా ఈ క్యాన్లలో నీటిని సరఫరా చేస్తున్నారు. ఇలా లక్షల రూపాయల నీటి వ్యాపారం జరుగుతుంది. వాస్తవానికి ట్రస్టుల ద్వారా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి నీటిని విక్రయించేవారు, క్యాన్లలో నీటిని సరఫరా చేయకూడదు. ప్లాంటు వద్ద నామమాత్రపు రుసుం తీసుకొని, వినియోగదారులు తెచ్చుకున్న పాత్రలో నీటిని నింపి ఇవ్వాల్సి ఉంటుంది. ఇలాంటి సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న ఆర్వో ప్లాంట్లు తక్కువగానే ఉన్నాయి.

జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు ఆర్ఓ ప్లాంట్లను తనిఖీ చేయగా, అనధికారికంగా నిర్వహిస్తున్న పలు వాటర్ ప్లాంట్లు బయటపడ్డాయి. కేవలం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులే మొత్తం 31 వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయగా, వీటిలో 4 ప్లాంట్లకు మాత్రమే అనుమతి ఉన్నట్లు తేలింది. అనుమతులు లేని వాటిని రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఇలా ప్రతీ మండలంలో తాశిల్దార్ల ఆధ్వర్యంలో చేసిన తనిఖీల్లో, ఎక్కువ ప్లాంట్లు అనధికారికంగా ప్యాకేజ్ వాటర్ ను విక్రయిస్తున్నట్లు తేలింది. వీటన్నిటిపైనా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. దీనిలో భాగంగా ఆయా ప్లాంట్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తక్షణమే అన్ని రకాల అనుమతులను తీసుకోవాలని, ఆ తరువాతే ప్లాంట్లను నిర్వహించాలని, అంతవరకు నీటి విక్రయాలను ఆపివేయాలని యజమానులకు నోటీసులు ఇచ్చారు. కొన్ని ప్లాంట్లు ఇతర శాఖల అనుమతులు తీసుకున్నప్పటికీ, జిల్లాలో కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతి తీసుకోలేదు. ఉదాహరణకు కొత్తవలస మండలంలో మొత్తం 12 ఆర్ఓ ప్లాంట్లను తనిఖీ చేయగా, వాటిలో 9 ప్లాంట్లకు అనుమతులు లేవని తేలింది. బొండపల్లి మండలంలో పది వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి, అన్నిటికీ కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.

**సురక్షిత నీటిని మాత్రమే అందించాలి**

ఆర్వో ప్లాంట్ల ద్వారా ప్రజలకు సురక్షిత త్రాగునీరు మాత్రమే అందించాలి. ప్లాంటుకు ప్రభుత్వ నిభందనలు ప్రకారం అనుమతులు తప్పనిసరి. అనుమతులు లేని ఆర్వో ప్లాంట్లను మూసివేస్తాం.

# వైభవంగా ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దేముని గుమ్మం వేంచేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు పవిత్రోత్సవములు మంగళవారం ఘనంగా ముగిసాయి. ఈ దేవాలయం సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగినది.1870 సంవత్సరం లో ధ్వజస్తంభ పునప్రతిష్ట జరిగింది. ధ్వజస్తంభ పునప్రతిష్ట అయ్యి 100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా వఝుల నరసింహాచార్యులు ఆధ్వర్యంలో 1970 లో ఈ పవిత్రోత్సవాలు ప్రారంభించబడ్డాయి. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం సప్త ఆనిహిక పవిత్రోత్సవం పాంచరాత్ర ఆగమోక్తముగా జరుగుచున్నవి. ఈ సంవత్సరం కూడా ఈనెల 17వ తేదీ బుధవారం నుండిఏడు రోజులపాటు పవిత్రోత్సవాలు జరుగుచున్నవి.తేదీ 23 మంగళవారంఏడో రోజు న ఉదయం సుప్రభాత సేవ, నిత్య హెూమం, చూర్ణోత్సవం, అష్టదిక్పాలక బలిహరణ, వసంతోత్సవం ఉత్సవ మూర్తులకు అభిషేకం,చక్రస్నానం, పూర్ణాహుతిహెూమం, శ్రీ స్వామి స్వామి వారి మూల విరాట్ కు (1001) ఏకోత్తర సహస్ర కళాశాలతో మరియు 108 అష్టోత్తర కలసలతో పంచామృతాలు తో అభిషేకం నిర్వహించారు. దేవాలయ శిఖరమునకు కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ధ్వజ అవరోహణ, లక్ష తులసి, లక్ష కుంకుమార్చన, ఉత్సవాంత కళ్యాణముతో పవిత్ర ఉత్సవాలు పూర్తి. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో, ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజా సులోచన, ఆలయ పర్యవేక్షకు సకల గోవిందరావు, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# చిలుకూరి బాలాజీ స్వామిని దర్శించుకున్న గంట్ల

## ఆలయ ప్రధాన అర్చకులు రంగ రాజన్ కి సింహాద్రి నాధుడు ప్రసాదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హైదరాబాద్ నగరంలో ప్రముఖ దేవాలయంగా గుర్తింపు పొందిన చిలుకూరి బాలాజీ స్వామి వారిని మంగళవారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయ సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి కి సింహాచలం అప్పన్న స్వామి ప్రసాదాన్ని అందజేశారు. వారి ఆశీస్సు లు శ్రీను బాబు తీసుకొన్నారు.ఈ సందర్భంగానే అక్కడే ఉన్న ఈశ్వర ఆలయాన్ని కూడా సందర్శించి పూజలు జరిపారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.